నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 20, ఫిబ్రవరి 2026 16 పేజీలు



# నేటి నుంచి ఆలయ తిరు వీధులలో స్వామివారి అలంకార సేవలు



16లో

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారానికి రెండవ రోజుకు చేరుకు న్నాయి. ఈ సందర్భంగా ఉదయం స్వామి అమ్మవార్లను ఆలయ అర్చకులు చదివే వేదమంత్రాలు, పంచసూక్తాలు, పంచోపనిషత్తులతో అభిషేకం గావించారు.

# ఫార్మర్ నమోదు ప్రతిష్టాత్మకం



- ఉమ్మడి జిల్లాలో రిజిస్ట్రీ ప్రారంభం
- ఇప్పటివరకు 50 శాతం మాత్రమే పూర్తయిన నమోదు
- ఈ నెలాఖరు వరకు గడువు
- 100శాతం నమోదు పూర్తయితేనే కిసాన్ సమ్మాన్ నిధి రైతుల ఖాతాల్లో జమ

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకు వస్తున్నారు. దేశంలో 70 పైచిలుకు రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా రైతులకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటు న్నాయి. ఇప్పటికే సబ్సిడీపై యంత్రాలు, రైతు భరోసా, రైతు బీమా, ప్రధానమంత్రి కిసాన్ తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. పంటల సాగుకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలను కూడా అందజేయడంతో పాటు వ్యవసాయ యంత్ర పరికరాలను కూడా అందిస్తున్న సంగతి తెలిసిందే.

2లో



## గ్రామపంచాయతీల ఖాతాల్లో నిధుల జల్లు

- జిల్లాలో 427 పంచాయతీలకు రూ.7.59 కోట్ల భారీ విడుదల
- నిధుల కొరతకు చెక్ , అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్
- పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ఊరట
- పారిశుద్ధం, తాగునీరు, రోడ్లకు ప్రాధాన్యం
- జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి

2లో

యాదాద్రి భువనగిరి, ప్రభాతవార్త బ్యూరో: జిల్లాలోని గ్రామపంచాయతీలకు ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేస్తూ అభివృద్ధికి ఊతమిచ్చింది. జిల్లాలోని 17 మండలాల పరిధిలో గల మొత్తం 427 గ్రామపంచాయతీల ఖాతాల్లో రూ.7,59,29,667లను జమ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నిధుల కొరతతో ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతీలకు ఈ నిర్ణయం ఊరటనిచ్చింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి సంబంధిత గ్రామపంచాయతీల ఖాతాల్లో నిధులను జమ చేశారు. జనరల్ కాంపోనెంట్, ఎస్సీ కాంపోనెంట్, టీఎస్పీ గ్రాంట్ల కింద ఈ నిధులు విడుదలయ్యాయి. గ్రామాభివృద్ధికి కీలక మద్దతు గ్రామపంచాయతీల్లో గత కొంతకాలంగా నిధుల కొరత కారణంగా పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల మరమ్మతులు, తాగునీటి సరఫరా, డ్రైనేజీ పనులు, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి పనులు నిలిచిపోయాయి. తాజాగా విడుదలైన నిధులతో ఈ పనులు వేగవంతం కానున్నాయి. పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు, ట్రాక్టర్, ట్యాంకర్, విద్యుత్ బిల్లులు, ఇతర నిర్వహణ ఖర్చులను కూడా ఈ నిధులతో చెల్లించనున్నారు.



# ప్రతిష్టాత్మకంగా ఫార్మర్ నమోదు

### ఉమ్మడి జిల్లాలో రిజిస్ట్రీ ప్రారంభం

### ఇప్పటివరకు 50 శాతం మాత్రమే పూర్తయిన నమోదు

### ఈ నెలాఖరు వరకు గడువు

### 100శాతం నమోదు పూర్తయితేనే

### కిసాన్ సమ్మాన్ నిధి రైతుల ఖాతాల్లో జమ

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువస్తున్నారు. దేశంలో 70 పైచిలుకు రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా రైతులకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఇప్పటికే సబ్సిడీపై యంత్రాలు, రైతు భరోసా, రైతు బీమా, ప్రధానమంత్రి కిసాన్ తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. పంటల సాగుకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలను కూడా అందజేయడంతో పాటు వ్యవసాయ యంత్ర పరికరాలను కూడా అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వాలు ప్రవేశపెట్టి రైతు సంక్షేమ పథకాలు అర్హులైన రైతులందరికీ అందించేందుకు గాను కేంద్ర ప్రభుత్వము ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గత కొంతకాలంగా ఫార్మర్ రిజిస్ట్రీ నత్త నడకన సాగుతున్న సంగతి తెలిసిందే. గ్రామపంచాయతీ ఎన్నికలు, ఆ తర్వాత మున్సిపాలిటీ ఎన్నికలు, వ్యవసాయ పనుల్లో అధికారులు బిజీగా ఉండడంతో ఫార్మర్ కొంతమేరకు వెనకబడింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా అధికారులు వేగవంతం చేశారు. ఆయా జిల్లాల కలెక్టర్ల ఆదేశాల మేరకు గురువారము ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ అధికారులతో పాటు రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు శ్రీకారం చుట్టారు. పలు శాఖల అధికారులను భాగస్వామ్యం చేశారు. కేంద్ర ప్రభుత్వము ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈనెల 28 నాటికి రిజిస్ట్రీ పూర్తి చేయాలని కలెక్టర్లు ఆదేశించడంతో ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల సిబ్బందిని భాగస్వామ్యం చేశారు. వీరంతా ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. గత సంవత్సర కాలంగా నమోదు జరుగుతున్నప్పటికీ నత్తనడకన సాగుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11,39,200 పట్టాదారు పాసుపుస్తకాలు ఉండగా అందులో 5,36,940 పుస్తకాలు మాత్రమే నమోదు చేశారు. కేవలము 45 నుంచి 50 నమోదు మాత్రమే ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జరిగింది. కేంద్ర ప్రభుత్వము కిసాన్ సమ్మాన్ నిధి రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు వెంటనే ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేయాలని ఆదేశించడంతో ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రక్రియను వేగవంతం చేసేలా దృష్టి సారించారు. ఆయా జిల్లాలోని రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘ సిబ్బందిని అలర్ట్ చేశారు. నల్లగొండ జిల్లాలో 5,54,347 పాస్ పుస్తకాలు ఉండగా 2,41,039 పాస్ పుస్తకాలు ఇప్పటివరకు నమోదు చేశారు. సూర్యాపేట జిల్లాలో 3,03,767 పాస్ పుస్తకాలు ఉండగా ఇప్పటివరకు 1,49,561 పాస్ పుస్తకాలు నమోదు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,81,086 పాస్ పుస్తకాలు ఉండ 1,46,340 పాస్ పుస్తకాలు నమోదు చేశారు. మిగిలినవి ఈ నెల 28 నాటికి పూర్తి చేసేలా కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు కార్యాచరణ రూపొందించి ప్రక్రియ వేగవంతం చేశారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ పాలన అధికారులకు, సహకార సంఘాల సీఈఓ లను భాగస్వామ్యం చేసి లాగిన్ ఇచ్చి గ్రామాలలోనే నమోదు ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు చేపట్టారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రాధాన్యత ను తెలియజేస్తున్నారు. మీసేవ కేంద్రాలలో కూడా రైతులు తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించినప్పటికీ ఉపయోగించుకోలేదు.

వ్యవసాయ శాఖ అధికారులు పని ఒత్తిడిల కారణంగా నిర్ణయించిన సమయంలో పూర్తి చేయలేకపోయారు. అన్ని గ్రామాలలో శిబిరాలను నిర్వహించి నమోదు చేయనున్నారు. కొందరు రైతులకు రెండు నుంచి మూడు గ్రామాలలో భూములు ఉండటము ఆ గ్రామానికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగి ఉన్నారు. కొందరు ఇతర రాష్ట్రాల్లో ఉంటున్నారు. మరికొందరు ఇతర దేశాలలో కూడా ఉంటున్నారు. కొత్తగా పాస్ పుస్తకాలు ఉన్నవారు కూడా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోలేదు. వీరందరికీ ఈ రిజిస్ట్రీ ప్రాధాన్యతను తెలియజేసి వివరాలు నమోదు చేసుకునేలా చైతన్యపరిచేందుకు గ్రామాల్లో శిబిరాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. రిజిస్ట్రీ 100 పూర్తి అవుతేనే ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వము నిధులను నిలిపివేసే అవకాశం లేకపోలేదు. నేనే పద్యంలో నే రిజిస్ట్రీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి నూరు శాతం పూర్తిగా వించి కిసాన్ సమ్మర్ నిధి రైతుల వినియోగించుకునేలా ఆయా జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించారు. ఇప్పటికీ 21 విడతలు ఈ పథకం కేంద్ర ప్రభుత్వము విజయవంతంగా అమలు చేసింది. ఇక అమలు చేయబోయేది 22వ విడత కిసాన్ సమాన్ నిధి. రైతులంతా రిజిస్ట్రీ చేయించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# పీఎం శ్రీ పాఠశాలల్లో సివిల్ వర్క్స్ వేగవంతం చేయాలి

### మార్చి 15లోగా అన్ని పనులు పూర్తి చేయాలని కలెక్టర్ హనుమంత రావు ఆదేశం



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** పీఎం శ్రీ పథకం కింద మంజూరైన పాఠశాలల్లో చేపట్టిన సివిల్ వర్క్స్ పనులను పెండింగ్ లేకుండా మార్చి 15లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను కఠినంగా ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పీఎం శ్రీ పథకం అమలుపై విభాగాల వారీగా సమగ్రంగా సమీక్షించారు. పాఠశాలల అభివృద్ధి కోసం మంజూరైన నిధులను నిబంధనల మేరకు వినియోగించారా, ఎంత మేర పనులు పూర్తయ్యాయనే అంశాలపై ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యక్షంగా ప్రశ్నించి వివరాలు సేకరించారు. పథకం పరిధిలో భాగంగా సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, అదనపు తరగతి గదులు, లైబ్రరీ గదుల నిర్మాణానికి మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోటమర్తి, మల్లాపూర్, భువనగిరి గంజ్ పాఠశాలల్లో కొనసాగుతున్న పనుల్లో ఉన్న సమస్యలను గుర్తించి, నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యతకు ఎలాంటి లోటు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పీఎం శ్రీ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులు సమయానికి పూర్తయ్యేలా ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పథకం లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, డివిజనల్ ఇంజనీర్ శివకుమార్, ప్రధానోపాధ్యాయులు, అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల

# ఖాతాల్లో నిధుల జల్లు

### గ్రాంట్ల వారీగా విడుదల...

### జనరల్ కాంపోనెంట్ గ్రాంట్ కింద రూ.6,03,49,764,

### ఎస్సీ కాంపోనెంట్ గ్రాంట్ కింద రూ.1,19,93,709,

### టీఎస్పీ గ్రాంట్ కింద రూ.35,86,194

### మొత్తం రూ.7,59,29,667 నిధులు విడుదల అయ్యాయి.

### మండలాల వారీగా భారీ కేటాయింపులు...

మొదటిపేజీ తరువాయి

జిల్లాలోని వలిగొండ మండలానికి అత్యధికంగా రూ.70.85 లక్షలు విడుదల కాగా, రామన్నపేటకు రూ.62.32 లక్షలు, బీబీనగర్‌కు రూ.60.80 లక్షలు, నారాయణపురం మండలానికి రూ.58.94 లక్షలు, భువనగిరి మండలానికి రూ.52.80 లక్షలు విడుదలయ్యాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి సంబంధిత గ్రామపంచాయతీ ఖాతాలో నిధులను సర్దుబాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు .అడ్డ గూడూరు మండలంలోని గ్రామపంచాయతీలకు జనరల్ కాంపోనెంట్ కింద 25 లక్షల 38వేల,408 రూపాయలు, ఎస్సీ కాంపోనెంట్ కింద 7 లక్షల 16వేళా 89 రూపాయలు, టిఎస్పి గ్రాంట్ కింద పదిహేను వేల రూపాయలు కలిపి మొత్తం 32 లక్షల 69 వేల 497 రూపాయలు ప్రభుత్వం నుంచి విడుదల అయ్యాయి .అదే ఆలేరు మండలానికి 25 లక్షల 5వేల118 రూపాయలు జనరల్ కాంపౌండ్ కింద,ఎస్సి కాంపోనెంట్ గ్రాంట్ కింద ఆరు లక్షల 52వేల 283 ,టిఎస్సీపి గ్రాంట్ కింద కింద 69 వేల ఎనిమిది వందల ఐదు రూపాయలు టిఎస్పి గ్రాండ్ కింద కలిపి మొత్తం 32 లక్షల 27 వేల రెండు వందల ఆరు రూపాయలు విడుదల అయ్యాయి. ఆత్మకూరు మండలానికి 28 లక్షల 94వేళా,879 రూపాయలు జనరల్ కాంపోనెంట్ కింద,ఎస్సి కాంపోనెంట్ గ్రాండ్ కింద 5,4,495 రూపాయలు..

టిఎస్పి కాంపోనెంట్ కింద 22,వేల125 రూపాయలు కలిపి మొత్తం 34 లక్షల 57 వేల499 రూపాయలు విడుదల అయ్యాయి. పోచంపల్లి మండలానికి జనరల్ కాంపోనెంట్ నిధుల కింద 32 లక్షల 87 వేల 488 రూపాయలు ,ఎస్సీ కాంపోనెంట్ కింద ఆరు లక్షల 59 వేల 773 ,టీఎస్పీ గ్రాంట్ కింద 77వేల,934 కలిపి మొత్తం 40 లక్షల 25వేల195 రూపాయలు విడుదల అయ్యాయి. భువనగిరి మండలానికి జనరల్ కాంపోనెంట్ కింద 42 లక్షల 99 వేల తొమ్మిది వందల నలభై 6రూపాయలు, ఎస్సీ కాంపోనెంట్ గ్రాంట్ కింద 7 లక్షల 52వేల51 రూపాయలు, టిఎస్పి గ్రాంట్ కింద రెండు లక్షల 28 వేల 104 రూపాయలు కలిపి మొత్తం 52 లక్షల 80వేల101 రూపాయి విడుదల అయ్యాయి. బీబీనగర్ మండలానికి జనరల్ కాంపోనెంట్ గ్రాండ్ కింద 47 లక్షల 62,వేల571, ఎస్సీ కాంపోనెంట్ గ్రాంట్ కింద 8 లక్షల 76వేల390, టీఎస్పీ గ్రాంట్ కింద 4 లక్షల 41వేళా295 కలిపి మొత్తం 60 లక్షల 80వేల256విడుదల అయ్యాయి .బొమ్మలరామారం మండలానికి జనరల్ కాంపోనెంట్ గ్రాండ్ కింద 36 లక్షల 57 వేల ఎనిమిది వందల ఏడు రూపాయలు, ఎస్సీ కాంపోనెంట్ గ్రాండ్ కింద ఐదు లక్షల 39వేల 755 ,టిఎస్పి గ్రాంట్ కింద ఎనిమిది లక్షల ఒక వెయ్యి 135 రూపాయలు కలిపి మొత్తం 49 లక్షల 98వేల 697విడుదల అయ్యాయి.

### చౌటుప్పల్ మండలానికి

జనరల్ కాంపోనెంట్ నిధుల కింద 41 లక్షల37వేల619రూపాయలు ,ఎస్సీ కాంపోనెంట్ గ్రాంట్ కింద ఏడు లక్షల 9వేల338 రూపాయలు ,టిఎస్పి గ్రాంట్ కింద 65వేల782 రూపాయలు కలిపి మొత్తం 49 లక్షల 12వేళా,739 రూపాయలు విడుదల అయ్యాయి . గుండాల మండలానికి జనరల్ కాంపోనెంట్ గ్రాండ్ కింద ఎస్సీ కాంపౌండెంట్ 30 లక్షల 82 వేల 52 రూపాయలు, ఎస్సీ కాంపోనెంట్ గ్రాంట్ కింద కింద 7 లక్షల 95వేళా183 ,టీఎస్పీ గ్రాంట్ కింద 36వేల704 రూపాయలు మొత్తం కలిపి 39 లక్షల 13వేల939రూపాయలు విడుదల అయ్యాయి .మోటకొండూరు మండలానికి జనరల్ కాంపోనెంటు నిధుల కింద 23 లక్షల 88వేల652, ఎస్సి గ్రాంట్ కింద 4 లక్షల 43 వేల45 రూపాయలు, టీఎస్పీ గ్రాంట్ కింద 42 వేల 988 రూపాయలు కలిపి మొత్తం 28 లక్షల 74,వేల 685 రూపాయలు గ్రామ పంచాయతీలకు విడుదల అయ్యాయి.

మోత్కూరు మండలానికి జనరల్ కాంపోనెంట్ గ్రాండ్ కింద 13 లక్షల 67వేల62 రూపాయలు ,ఎస్సీ కాంపోనెంట్ గ్రాంట్ కింద మూడు లక్షల 46వేల 443 ,టీఎస్పీ గ్రాంట్ కింద 7వేల39 రూపాయలు కలిపి మొత్తం 17 లక్షల 20వేల 544 విడుదల అయ్యాయి. నారాయణపురం మండలానికి జనరల్ కాంపోనెంట్ గ్రాండ్ కింద 43 లక్షల 53వేల758 రూపాయలు ,ఎస్సీ కాంపోనెంట్ గ్రాంట్ కింద 7 లక్షల 37వేల181 రూపాయలు, టిఎస్పి గ్రాంట్ కింద కింద ఎనిమిది లక్షల మూడువేల 736 రూపాయలు కలిపి మొత్తం 58 లక్షల 94వేల675 రూపాయలు జమ అయ్యాయి .రాజాపేట మండలానికి జనరల్ కాంపోనెంట్ గ్రాంట్ కింద 37 లక్షల 76వేల,236 ,ఎస్సీ కాంపోనెంట్ గ్రాంట్ కింద 8 లక్షల 48వేల,235 రూపాయలు, టీఎస్పీ గ్రాంట్ కింద 91వేల594 రూపాయలు కలిపి మొత్తం 47 లక్షల 16 వేల 65 రూపాయలు జమ అయ్యాయి. రామన్నపేట మండలానికి జనరల్ కాంపోనెంట్ గ్రాంట్ కింద 50 లక్షల 60 వేల 712 రూపాయలు, ఎస్సీ కాంపోనెంట్ గ్రాంట్ కింద 11 లక్షల 27 వేల 70 రూపాయలు, టీఎస్పీ గ్రాంట్ కింద 44 వేల415 కలిపి మొత్తం 62 లక్షల 32వేల197 రూపాయలు జమ అయ్యాయి .తుర్కపల్లి మండలానికి జనరల్ కాంపోనెంట్ గ్రాంట్ కింద కింద 33 లక్షల 18వేల914 ,ఎస్సీ కాంపోనెంట్ గ్రాంట్ కింద నాలుగు లక్షల 35వేల605,టిఎస్పి గ్రాంట్ కింద 7 లక్షల 43వేల313 రూపాయలు కలిపి మొత్తం 44 లక్షల 97వేల892 రూపాయలు జమ అయ్యాయి.

వలిగొండ మండలానికి జనరల్ కాంపోనెంట్ గ్రాంట్ కింద 58 లక్షల ఇరవై ఒక వెయ్యి ఎనిమిది వందల డెబ్బై మూడు రూపాయలు ,ఎస్సీ కాంపోనెంట్ గ్రాంట్ కింద 12 లక్షల 37వేల 282 ఎస్సీ కాంపోనెంట్ గ్రాండ్ కింద 26వేల,565 కలిపి మొత్తం 70 లక్షల 85వేల,720జమ అయ్యాయి. అదే యాదగిరిగుట్ట మండలానికి జనరల్ కాంపోనెంట్ గ్రాంట్ కింద 30 లక్షల 96 వేల 669 రూపాయలు, ఎస్సీ కాంపోనెంట్ గ్రాంట్ కింద 5 లక్షల 77వేల431 టిఎస్పి గ్రాంట్ కింద 68వేల,660 రూపాయలు కలిపి మొత్తం 37 లక్షల 42వేల,760 చొప్పున నిధులు విడుదల చేయడం జరిగింది. జిల్లా పరిధిలోని 427 గ్రామ పంచాయతీల గాను జనరల్ కాంపోనెంట్ గ్రాంట్ కింద గ్రామపంచాయతీలకు ఆరు కోట్ల 3లక్షల4 9 వేల764 రూపాయలు, ఎస్సీ కాంపోనెంట్ కి గ్రాంట్ కింద ఒక కోటి 19 లక్షల 93వేల709 టిఎస్పి గ్రాంట్ కింద 35 లక్షల 86 వేల 194 రూపాయలు కలిపి మొత్తం 7 కోట్ల 59 లక్షల 29వేల 667 రూపాయలు జిల్లాకు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు.

### పారదర్శక వినియోగంపై అధికారుల దృష్టి...

విడుదలైన నిధులను గ్రామాభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా పంచాయతీ అధికారులు సూచించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, రోడ్లు వంటి ప్రాథమిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడటంతో ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించబడుతుందని అధికారులు తెలిపారు.

### సర్పంచుల్లో హర్షం...

నిధుల విడుదలతో సర్పంచులు, గ్రామపంచాయతీ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించడంతో పాటు నిలిచిపోయిన అభివృద్ధి పనులు మళ్లీ ప్రారంభమవుతాయని వ్యక్తం చేస్తున్నారు.గ్రామపంచాయతీలకు ప్రభుత్వం విడుదల చేసిన ఈ నిధులు గ్రామీణాభివృద్ధికి కొత్త ఊపునిచ్చేలా ఉన్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.

# చిన్నకాపర్తి అంగన్‌వాడీ కేంద్రాలకు పర్యవేక్షణ కమిటీ ఎన్నిక

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల సమగ్ర పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గ్రామ స్థాయిలో కమిటీని గురువారం ఎన్నుకున్నారు. పర్యవేక్షణ కమిటీ చైర్మన్‌గా గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్, వైస్ చైర్మన్‌గా వార్డు సభ్యుడు పాకాల నర్సింహ, కన్వీనర్లుగా అంగన్‌వాడీ టీచర్లు బోయపల్లి విజయలక్ష్మి, కొత్త హేమలత కమిటీ సభ్యులుగా ఆశాకార్యకర్త ఆవుల సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ రెడ్డి, చిన్నారుల తల్లులు పల్లపు పరమేశ్వరి, పాకాల శివాని, పాకాల పూజిత, ఆకుల రమ్య, మాదగోని సంతోష, మామిడి వైష్ణవి, కొత్త మాధవితో పాటు పలువురిని ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం నుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న సరకులు ప్రతినెలా సమయానికి చేరుతున్నాయో లేదో కమిటీ పర్యవేక్షిస్తుందని తెలిపారు. బాలామృతం, పాలు, గుడ్లు, బియ్యం, పప్పు వంటి పోషకాహార పదార్థాలు లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి నెలా లక్షల రూపాయల విలువైన సరుకులు పంపిణీ అవుతున్న నేపథ్యంలో వాటి నాణ్యతను కూడా పరిశీలిస్తామని పేర్కొన్నారు. అలాగే ఆరోగ్యలక్ష్మి పథకం



ద్వారా గర్భిణులు, బాలింతలకు అందించే భోజన నాణ్యతను తనిఖీ చేయడంతో పాటు, పిల్లలు మరియు కేంద్రాలకు వచ్చే వారికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. అంగన్‌వాడీ లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో ప్రయోజనం అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామంలో అంగన్‌వాడీ సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు కావడానికి ఈ కమిటీ సమన్వయంతో కృషి చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని గురువారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించి మాట్లాడారు. మొఘల్ సామ్రాజ్యాన్ని పతనం చేసి, హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించిన భరతమాత



ముద్దుబిడ్డ శివాజీ అని కొనియాడారు. మరాఠీ మహారాజ్ ఛత్రపతి శివాజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని కొనసాగించాలన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగంపల్లి కిషోర్ కుమార్ తండ్రి ఆగ్రామ మాజీ ఉపసర్పంచ్ నాగంపల్లి మోతయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ఆయన పార్టీ



నాయకులతో కలిసి హాజరై మోతయ్య చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. ఈసందర్భంగా మోతయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్, రెడ్డి, సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్, ఆరెగూడెం, పెద్దకాపర్తి గ్రామశాఖ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, నీలకంఠం లింగస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగంపల్లి కిషోర్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి తిరుమలేష్, మాజీ కౌన్సిలర్ రెముడాల లింగస్వామి యాదవ్, శ్రీనివాస్, ఆరూరి రాములు, వల్లందాస్ దశరథ, లింగస్వామి, మధు, సాపిడి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జీవితం నేటి తరానికి ఆదర్శం

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**



ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్య సాహసాలు, పరాక్రమం నేటి యువతకు ఆదర్శమని ఆరెగూడెం సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ అన్నారు. చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ఆరెకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన ధీరుడని, ఎన్నో యుద్ధాలు చేసిన హింసను ప్రోత్సహించలేదని, పరిపాలనలో న్యాయం, మత సామరస్యాన్ని చాటారన్నారు. ప్రతి ఒక్కరూ ఛత్రపతి శివాజీ ఆశయ సాధనకు కృషి చేసి సమాజాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల సంక్షేమ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు మోటే మలయ్య, ప్రధాన కార్యదర్శి మోకిడి వినయ్ కుమార్, ఉపాధ్యక్షులు సాపిడి శేఖర్, మురాల శేఖర్, కోశాధికారి మురాల మహేష్, ప్రచార కార్యదర్శి ధర్నె శ్రీను, లడే మహేష్, సహాయక కార్యదర్శి నాగలగని శ్యామ్, సాపిడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

### హిందూ వాహినీ ఆధ్వర్యంలో ర్యాలీ



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 19** ఛత్రపతి శివాజీ మహారాజ్ యువతకు ఆదర్శనీయులని ఆయన దేశ సేవ భావం ప్రతి ఒక్కరిలో ప్రజ్వరిల్లాలని హిందు వాహిని నాయకులు కార్యకర్తలు కోరుకున్నారు. గురువారం హిందూ వాహినీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఘనంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ ప్రారంభానికి ముందు శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దేశభక్తి నినాదాలతో పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరాక్రమం, దేశసేవా తత్వం గురించి నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ యువత శివాజీ మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎస్సై విష్ణుమూర్తి,పోలీసుల పర్యవేక్షణలో కార్యక్రమం శాంతియుతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో గండికోట రాజు నల్గొండ జిల్లా ఉప అధ్యక్షుడు, హిందూ వాహిని సీనియర్ నాయకులు భాస్కర్ రావు, బొంబాయి శ్రీను, రమేష్,లింగస్వామి, శివ, శ్రీకాంత్,హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

## ధర్వేశిపురం వద్ద రోడ్డు ప్రమాదం,

### వ్యక్తి దుర్మరణం

నల్లగొండ కలెక్టర్ మానవత్వం, 108కు ఫోన్ కాల్

క్షతగాత్రుడి తరలింపు , తీవ్ర గాయాలవడంతో మృతి





**కనగల్,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** నల్లగొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురం స్టేజి సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. కనగల్ మండలం చెందిన ఏటెల్లి పరుశురాం (30) బైక్ పై నల్లగొండకు వెళుతుండగా మార్గమధ్యలో ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో పరుశురాం ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. పర్యటనకు వెళ్తున్న కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఘటనా స్థలానికి ఆగారు మరియు 108 అంబులెన్స్ కు ఫోన్ చేశారు. 108 వాహనం వచ్చే వరకు అక్కడే ఉండి బాధితుడిని 108లో ఎక్కించారు. కలెక్టర్ సమయస్ఫూర్తిని ఉదారతను స్థానికులు కొనియాడారు. అప్పటికే తలకు తీవ్ర గాయాల పాలైన పరుశురాం ఆసుపత్రికి తరలించేలోపు మార్గమధ్యలోనే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

## మున్సిపల్ చైర్మన్ కు ఘనసన్మానం

**చిట్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**



చిట్యాల మున్సిపాలిటీ నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్ పందిరి గీతా రమేష్ ను మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. పెద్ద కాపర్తి ఉపసర్పంచ్ ఒర్సు సైదులు, వార్డు సభ్యులు ఏర్పుల యాదయ్య, సాగర్ల నాగరాజు, ఏర్పుల నరసింహ, భైరవని బిక్షం, బుస్సు మల్లేష్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శ

సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి,

సర్పంచ్ వంగల శ్రీనివాస్ రెడ్డి ..

**పెద్ద అడిశర్లపల్లి,19 ఫిబ్రవరి ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన నారాయణదాసు వెంకటయ్య, దేవులపల్లి రామకృష్ణారాజు గురువారం నాడు మృతి చెందారు, సమాచారం తెలిసిన వెంటనే సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ తేరా సత్యనారాయణ రెడ్డి, స్థానిక సర్పంచ్ వంగాల శ్రీనివాసరెడ్డి గ్రామానికి చేరుకుని వారి మృత దేహాలపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను గ్రామస్థులనడిగి తెలుసు కున్నారు. కుటుంబీకులకు అధైర్యపడొద్దని, అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఆయన వెంట ఉప సర్పంచ్ కట్టెబోయిన వెంక టయ్య, బొల్లి గోర్ల కొండలు, వార్డ్ మెంబర్లు పోతెం చైతన్య శంకర్, నారాయణ దాసు శీను, మల్లికార్జున్, శ్రీనివాస్ రెడ్డి, చల్ల కృష్ణ, చంటి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి మహిళా సమైక్య భవన నిర్మాణకి శంకుస్థాపన

**మునగాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

:శ్రీ శక్తి మహిళా సమైక్య భవన నిర్మాణానికి సర్పంచ్ అమరబోయిన



మట్టయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన పోతుగంటి సోమేశ్వరావు స్థలదాత సహకారంతో భవన నిర్మాణం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గణపవరం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న శ్రీ శక్తి మహిళా సమైక్య భవన నిర్మాణం స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎ ఎస్ ఎస్ చైర్మన్ చంద్రయ్య,, పి ర్ ఏ ఇ వసంత మేడం , ఏపీఓ శైలజ, ఏపీఎం కరుణాకర్, పోతుగంటి సోమేశ్వరరావు, మల్లారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల బలోపేతమే లక్ష్యం:

**అనంతగిరి ఫిబ్రవరి 19 ప్రభాత వార్త:**



కొత్త గోల్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని గల 1వ అంగన్వాడి కేంద్రంలో గురువారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని ఆధ్వర్యంలో నూతన ఆరోగ్య లక్ష్మీ కమిటీ ఏర్పాటు చేశారు.సర్పంచ్ భానోత్ వేణు చైర్మన్ గా,11 మంది సభ్యులతో కలిసి కమిటీ ఏర్పాటు చేశారు. సూపర్వైజర్ రజిని మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సర్పంచులకు కీలక బాధ్యతలను అప్పగించిందని అన్నారు.ప్రభుత్వం నుంచి అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న సరకులు ప్రతినెలా వచ్చేలా సర్పంచ్ నేతృత్వంలోని ప్రత్యేక కమిటీ పర్యవేక్షించ డంతోపాటు,ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తారన్నారు. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు,బాలింతలకు అందించే భోజనం నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ,పిల్లలు, గర్భిణులతో పాటు కేంద్రాలకు వచ్చే వారికి ప్రతి నెల ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంపై అవగాప కార్యక్రమాలు నిర్వహించడం కమిటీ బాధ్యతని తెలియజేశారు.ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రతి నెలా రూ.లక్షల విలువైన బాలామృతం,బియ్యం,కందిపప్పు,పాలు,గుడ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను లబ్ధిదారులకు అందేలా కమిటీ చూసుకోవాలని సూచించారు. సర్పంచ్ వేణు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో సరుకులు నాణ్యమైనవి అందజేయాలని,బాలింతలకు సరి అయిన భోజనాన్ని అందించాలని సూచించారు. సర్పంచ్,సూపర్వైజర్,కార్యదర్శి తోపాటు నూతన కమిటీనీ అంగన్వాడి టీచర్ గంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానపాధ్యాయులు మోతీలాల్, ఉపాధ్యాయు రాలు శ్రీదేవి,ఆశలు, బాలింతలు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటలను సాగు చేయాలి

**అనంతగిరి ఫిబ్రవరి 19 ప్రభాత వార్త:**

వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర



నాయకులు కన్మాతరెడ్డి శశిధర్ రెడ్డి అన్నారు. గురువారం గొండ్రియాలాలోని తన వ్యవసాయ క్షేత్రం లో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థికగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. కోదాడ డివిజన్ ఉద్యాన అధికారిని పి అనిత మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుందని ,ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఒక ఎకరానికి రూపాయలు 4200/ చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదా యం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది ట న్నుల వరకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి రంగు ముత్యాంరాజు, టీ జి ఆయిల్ ఫెడ్ జిల్లా కోఆర్డినేటర్ మహర్షి ఫీల్డ్ ఆఫీసర్ , భవిష్య, రైతులు నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బోలిశెట్టి నాగేంద్ర బాబు,, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## మెగా కంటి వైద్య శిబిరం

**నడిగూడెం, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త:**



సర్వేంద్రియణం నయనం ప్రధానం అనే సూక్తి ప్రకారం ప్రతి ఒక్కరికీ కళ్ళు ముఖ్యమని, కళ్ళు ఉంటీ అన్నీ ఉన్నట్లేనని త్రిపురవరం గ్రామసర్పంచ్ మాదాసు జ్యోతి కృష్ణ తెలిపారు. గ్రామాల్లో నిర్వహించే శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.మెగా కంటి శస్త్ర చికిత్స శిబిరం ద్వారా 150 మందిని పరీక్షించి 50 మంది కంటికి సంభందించిన ఆపరేషన్ నిమిత్తం గుర్తించుట జరిగింది. క్యాంపు నిర్వహించిన స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ వారిని అభినందనలు తెలిపారు .కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు , స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బొగ్గారాపు రామమూర్తి చీదెల్లా హన్మంతరావు, నాగుబండి పురుషోత్తం ,స్వర్ణభారతి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్, ఒరుగంటి కిట్టు పాల్గొన్నారు.లయన్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదికి పరామర్శ



**మ్మునగాల , ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**

ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడిన న్యాయవాది మిర్యాల మంగయ్య గౌడ్ ను మునగాల లో గురువారం కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య ,సీనియర్ న్యాయవాదులు తమ్మినేని హనుమంతరావు, గట్ల నర్సింహారావు, బెల్లంకొండ గోవర్ధన్,చెన్న పెద్దఅబ్బాయ్ లు పరామర్శించినారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య మాట్లాడుతూ న్యాయవాదులు,వాహనదారులు ఎవరైనా తమ పని లో భాగంగా ప్రయాణించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మంగయ్య గౌడ్ హెల్మెంట్ ధరించడం వలన తలకు గాయాలు కాకుండా పెనుప్రమాదం తప్పిందన్నారు.చేతికి,కాలికి గాయాల తో బయట పడ్డారన్నారు.అతనికి టక్కరించిన గుర్తుతెలియని కారు ఆచూకీ ని కనుగొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ కు వినతిపత్రం అందించారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి ఏకరూప దుస్తుల పంపిణీ

**మునగాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**




మునగాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సిబ్బందికి ఏకరూప దుస్తులను దిల్ వాసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాసా శ్రీనివాసరావు కుమారుడు వాసా దిలీప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న పంచాయతి సిబ్బందిని గౌరవిస్తూ ఏకరూప దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. మునుముందు గ్రామం లో జరిగే అభివృద్ధి పనులకు తన వంతు సహకారాన్ని ఇస్తానన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడం లో ఫౌండేషన్ ముందు ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రా మపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మునగాల లో ప్రజా వేదిక

**మునగాల , ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

:మునగాల మండల కేంద్రంలో నేడు ప్రజా వేదిక (ఓపెన్ ఫోరం) నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమేష్ దీన్ దయాలు తెలిపారు. గతంలో జరిగిన ఉపాధి హామీ పనుల పై సామాజిక తనిఖీ నివేదికను చర్చించనున్నట్లు తెలిపారు. శుక్రవారం ప్రజా వేదిక చేపడుతున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమానికి మండలంలో ని ప్రజా ప్రతినిధులు ప్రజలు హాజరు కావాలన్నారు.




## కొమరబండ చెరువులో మృతదేహం లభ్యం...

**..కోదాడ, ప్రభాతవార్త :**

మున్సిపల్ పరిధిలోని కొమరబండ చెరువులో మంగళవారం మృతదేహం లభ్యమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని సాయిబాబా థియేటర్ వీధిలో గల వంగవీటి జయకృష్ణ గా గుర్తింపు. సంఘటన స్థలానికి పోలీసులు వెళ్లి మృతదేహాన్ని బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సదరు వ్యక్తి మృతికి గల కారణాలపై పట్టణ పోలీసులు విచారణ చేస్తున్నారు.

## మండలంలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రారంభం

**నడిగూడెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**



మండల కేంద్ర్రమైన నడిగూడెం, చుట్టు పక్కల గ్రామాల్లో గురువారం ఫార్మర్ రిజిస్ట్రీ వ్యవసాయ శాఖ అధికారులు ప్రారంభించారు. రైతుల వివరాలను రిజిస్ట్రీ చేయించుకోవాలని అధికారులు కోరారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో, మండలంలోని వివిధ గ్రామాలలో రిజిస్ట్రీ చేపట్టారు. రిజిస్ట్రీ ప్రాధాన్యత ను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పిచ్చయ్య, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**నడిగూడెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

:మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో సీఎం కప్ పోటీల్లో పాల్గొని పలు పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. అండర్ 14 బాలికల విభాగంలో సబ్ జూనియర్స్ లో ఏ .చందన, జి. నాగశ్రీ, ఏ. భవ్య శ్రీ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. బాలుర సబ్ జూనియర్స్ విభాగంలో కె. తనీష్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను , ఫిజికల్ డైరెక్టర్ కొండా నాగయ్యను గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ మద్దూరి సాయిశ్వరి, ఉపాధ్యాయులు అభినందించారు. మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి మెగా పోటీలలో ఎంపికైన విద్యార్థులు పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ నాగయ్య తెలిపారు.

## కళాశాలలకు ఇంటర్ హాల్ టికెట్లు

**నడిగూడెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**

ఈనెల 25 నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నందున హాల్ టికెట్లను ఇంటర్ బోర్డు అధికారులు ఆయా కళాశాలల లాగిన్ లో అందుబాటులో ఉంచారు. ఆయా కళాశాలల ప్రధాన ఆచార్యులను సంప్రదించి హాల్ టికెట్లు పొందవచ్చు. ఈసారి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి మాసంలోనే నిర్వహిస్తున్నారు. ప్రాక్టికల్ పరీక్షలు పూర్తయ్యాయి. పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రీ ఫైనల్ పరీక్షలు కూడా పూర్తయింది. విద్యార్థులు వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్నారు.

# మత సామరస్యానికి ప్రతీక హజరత్ అబ్బాస్ దర్గా...

### 57వ ఉత్సవాలకు ముస్తాబైన దర్గా

### 21నుండి ఉర్సు ఉత్సవాలు

**చింతపల్లి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో జాన్‌పహాడ్‌గా పేరుగాంచిన అజహరత్ అబ్బాస్ దర్గా ఉత్సవాలకు ముస్తాబైంది. చింతపల్లి మండలం పీకే మల్లేపల్లిలో కొలువైన ఈ దర్గా 57వ ఉర్సు ఉత్సవాలు ఈనెల 21నుంచి ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు మహబూబ్నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, గుంటూరు, నెల్లూరు, ఒంగోలు, ప్రకాశం, ఖమ్మం, వరంగల్, మెదక్ తదితర జిల్లాల నుంచి భక్తులు తరలిరానున్నారు. దర్గాను దర్శిస్తే శరీరంలోని రుగ్మతులు తొలిగిపోతాయని భక్తుల నమ్మకం.

**ఓ వైపు ఉర్సు మరో వైపు భక్త మహేశ్వరుడికల్యాణం:**

అజహరత్ అబ్బాస్ కింది భాగంలో ఉండగా గుట్ట పైభాగంలో శ్రీగిరి భక్త మహేశ్వరస్వామి ఆలయం ఉంటుంది. ప్రస్తుతం ఇక్కడ ఓ వైపు మహేశ్వరస్వామి ఉత్సవాలు, మరో వైపు దర్గాలో ఉర్సు జరగడం ఇక్కడి ప్రత్యేకత. ఇకపోతే హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతీకగా ఈ దర్గా నిలిచిందని చెప్పవచ్చు. గుట్టపై శ్రీ వినాయక స్వామి, మహేశ్వర స్వామి, ఉమామహేశ్వర దేవి, ఆంజనేయస్వామి ఆలయాలతోపాటు నవ విగ్రహాలనూ ప్రతిష్టించారు. ఈ ఉత్సవాల సందర్భంగా విద్యుత్ దీపాలతో అలంకరించిన 75అడుగుల ఎత్తుగల మక్క మదీన శివలింగం





నమూనాల అలంకరణలు అమితంగా ఆకర్షిస్తాయి. శనివారం రాత్రి 11 గంటలకు దర్గా ముత్తవల్లి చాంద్‌పాష గృహం నుంచి గంధం (సందల్) ఒంటెపై భక్తజన సందోహంతో ఊరేగింపుగా వచ్చి దేవుడికి చెల్లించనున్నారు. దర్గాను దర్శించుకున్న వారికి కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. దర్గా ఉత్సవాలకు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. దర్గా వద్ద జరుగనున్న కార్యక్రమాలు21న శనివారం రాత్రి 11 గంటలనుంచి తెల్లవారుజామున 5గంటల వరకు గంధం ఊరేగింపు, 22న దర్గావద్ద 41వ అన్నదానం, గుట్టపై ఓం శ్రీగిరి మక్కా మహేశ్వరస్వామివారి కల్యాణం, 23న భక్తులతో తిరాకులు(దీపారాధన), న్యాసులు (కందుర్లు) మొక్కులు చెల్లిస్తారు.

**వెళ్లే మార్గం..**

చింతపల్లి మండలం మాల్, కుర్మేడు, కురంపల్లి, సాయిరెడ్డిగూడెం, మొద్గులమల్లేపల్లి మీదుగా బస్సు సౌకర్యం ఉంది. ఉర్సు సందర్భంగా అన్నిరూట్లలో బస్సులను ఏర్పాటు చేశారు. ఇక్కడ భక్తులకు 3రోజులు అన్నదానం ఉంటుంది.

**హాజరుకానున్న మంత్రులు, ఐఏఎస్ అధికారులు:** అజహరత్ అబ్బాస్ దర్గా ఉత్సవాల్లో 50ఏళ్ల నుంచి ఈ ప్రాంతానికి చెందిన మంత్రులు, ఐఏఎస్ అధికారులు తప్పనిసరిగా హాజరుకావడం ఆనవాయితీ. ఉత్సవాలకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, ఎంఎల్సి కేతావత్ శంకర్ నాయక్, ఇబ్రాహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంఎల్‌సి ఎం.సి. కోటిరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, కలెక్టర్‌బడుగు చంద్రశేఖర్,, ఎస్పీ శరత్ చంద్ర పవార్, రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్, అదేవిదంగా మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు హాజరుకానున్నారు.

# బత్తాయి రైతుల సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి సందర్శనలు చేయాలి

### ...కలెక్టర్ చంద్రశేఖర్

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:**

జిల్లాలో బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించి సాగు ద్వారా అధిక లాభాలు ఆర్జించేందుకు బత్తాయి సాగులో మెలకువలు, మార్కెటింగ్ విధివిధానాలు, అధ్యయనాలు క్షేత్రస్థాయి సందర్శనలు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ బి. చంద్రశేఖర అన్నారు. గురువారం కొండమల్లేపల్లిలోని ఉద్యాన పరిశోధన కేంద్రంలో బత్తాయి రైతులతో నాబార్డు సహకారంతో ఏర్పాటు చేయనున్న రైతు ఉత్పాదక సంస్థలపై ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా బత్తాయి సాగుకు ఒకప్పుడు మంచి పేరు పొందిందని, అయితే కాలానుగుణంగా వివిధ కారణాలవల్ల జిల్లాలో బత్తాయి సాగు 41 వేలకు పడిపోయిందని అన్నారు. ఇందుకు గల కారణాలను తెలుసుకోవడమే కాకుండా ,బత్తాయి మార్కెటింగ్ విధానాలు ఎలా ముందుకు తీసుకువెళ్లాలో చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. మంచి దిగుబడులు సాధించి అధిక లాభాలు పొందుతున్న రైతుల క్షేత్రాలను సందర్శించాల్సిన అవసరం ఉందని, దిగుబడులు పొందే రైతుల సహకారం తీసుకోవాలని సూచించారు. బత్తాయి రైతులందరూ భూసార పరీక్షలను చేయించుకోవాలని చెప్పారు. బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి సంఘటితంగా రైతు ఉ రైతు ఉత్పాదక సంస్థలు ఏర్పాటు చేసుకొనివాటిని సమర్థవంతంగా నిర్వహించుకోవాలని కోరారు. మండలాలలో రైతులు సంఘటితంగా ముందుకు వస్తే ఎఫ్‌పిఓ



ఏర్పాటుకు నాబార్డు పరిశీలిస్తుందన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ రాజిరెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 2011 లో లక్ష పైగా ఎకరాలలో బత్తాయి పంటలు సాగయ్యాయని, ఇప్పుడది 41,000 ఎకరాలకు పడిపోయిందని, మార్కెట్ సమస్యలు, దళారీల బెడద, తదితర కారణాలవల్ల బత్తాయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని, అయితే మార్కెట్ సమస్యను తొలగించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రధాన్యత ఇస్తున్నదని తెలిపారు. భవిష్యత్తులో బత్తాయికి ఎదురయ్యే సమస్యలపై కూడా సైంటిస్టులు దృష్టి సారించాలన్ని, రైతులకు శిక్షణ ఇవ్వాలని, విచక్షణా రహితంగా పురుగు మందులు వాడకుండా అధిక దిగుబడులు సాధిస్తున్న రైతులతో ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేయించి శిక్షణ ఇప్పించాలని, ఎప్పటికప్పుడు బత్తాయి రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే ఇతర సమస్యలను పరిష్కరించి రైతులకు ఉపయోగపడేలా చూడాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని బత్తాయి రైతులకు సరైన మొక్కలు లేకపోవడం, మొక్కలకు అందించే ఎరువులు సరిగా వాడకపోవడం, పంట అమ్ముకోవడంలో ఇబ్బంది వాటి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయంవల్ల లాభాలు వస్తాయని, రైతులు సేంద్రియ వ్యవసాయం, జీవ ఎరువులను వినియోగించాలని అన్నారు జిల్లాలో బత్తాయి తోటలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తామని, అభ్యుదయ రైతులను గుర్తించి ఇతర రైతులకు శిక్షణ ఇప్పించాలని అన్నారు. రాష్ట్రంలో ఎంఐడిహెచ్ పథకం కింద రెండు సంవత్సరాల నుండి ఉద్యాన రైతులకు సహకారం అందిస్తున్నామని తెలిపారు. బత్తాయిలో గ్రేడింగ్ పద్ధతి పాటించాలని, బత్తాయి రైతులు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేసుకోవ ంలో ఉద్యాన శాఖ తరపున సహకరిస్తామని తెలిపారు. ఆర్గానిక్ ఫర్టిలైజింగ్ సర్టిఫికేషన్ డైరెక్టర్ కిరణ్ కుమార్, నాబార్డ్ సిజిఎం గణపతి, ప్రొఫెసర్ ఆరీఫ్‌ఖాన్, తదితరులు మాట్లాడారు. బత్తాయి రైతులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి పద్మా రెడ్డి వాసుదేవరెడ్డి తదితరులు మాట్లాడుతూ బత్తాయి అమ్ముకోవడానికి ఉన్న సమస్యలను తొలగించాలని, ప్రత్యేకంగా సూచ నలు, సలహాలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా అధికారు లను ఏర్పాటు చేయాలని కోరారు. నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్, ఉద్యాన శాఖ శాస్త్రవేత్తలు రాజాగౌడ్, జిల్లా ఉద్యానశాఖ అధికారి సుభాషిని, ఉద్యాన శాఖ అధికారులు, బత్తాయి సురుగూరు శ్రీనివాస్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, కొండమల్లేపల్లి ఎంపీడీవో స్వర్ణలత, తాసిల్దార్ నరేందర్, మండల వ్యవసాయ అధికారి జానకిరామ్, ఏపీఓ రామచంద్రనాయక్ ఆర్టికల్చర్ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, పాల్గొన్నారు.




## మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులుని సన్మానించిన ఆర్డిఓ శ్రీదేవి



**చండూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:**

మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులుని గురువారం ఆర్డిఓ వందనపు శ్రీదేవి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ పద్మ, నాయబ్ తహసిల్దార్ పరమేశ్వర్, ఆర్డీవో సిసి సత్యనారాయణ, అధికారులు, కార్యాలయ సిబ్బంది సరిత, శైలజ, శ్రీలత, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సన్మానం



**చండూరు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కమిషనర్ ఎల్. మల్లేశంలను చండూరు రెడీమేడ్ అసోసియేషన్ అధ్యక్షులు మస్నా మల్లికార్జున్, కార్యవర్గం గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కర్నాటి శ్రీనివాస్, చిలుకూరి భాస్కర్, గంజి వేణు, పున్న సైదులు, కర్నాటి సతీష్, సంగేపు శ్రీనివాసు, జగదీష్, నరసింహ, శేఖర్, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## సాయంత్రం ఆరు తర్వాతే పర్మిట్ రూములోకి అనుమతి.

### .మరో మారు స్పష్టం చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**మునుగోడు ఫిబ్రవరి 19 ప్రభాత వా**

వైన్ షాపులల్లో సాయంత్రం ఆరు తర్వాతే పర్మిట్ రూమ్ లోకి అనుమతి ఉంటుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు లోని వైన్ షాపు వద్ద ఆగి చుట్టూ పరిసర ప్రాంతాలను వైన్ షాపుల సమయపాలన నిర్వహణ తీరును మరో మారు ఆయన పరిశీలించారు. సాయంత్రం ఆరు గంటల వరకు పర్మిట్ రూములోకి గానీ చుట్టూ పరిసర ప్రాంతాల్లో ఎవ్వరు కూడా మద్యం తాగొద్దని ఈ సందర్భంగా వైన్ షాపుల నిర్వాహకులను హెచ్చరించారు. వైన్ షాపుల సమయపాలన నిర్వహణను పగడ్బందీగా అమలు చేయాలని లేనియెడల తప్పకుండా చర్యలు ఉంటాయని తెలిపారు.

## మహిళా సమైక్య సంఘం భవనం నిర్మాణ పనులు శంకుస్థాపన చేసిన వేముల వీరేశం

**నకిరేకల్ .ప్రభాతవార్త .ఫిబ్రవరి 19**

నకిరేకల్ మండలంలోని గోరెంకలపల్లి, మార్రూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘం భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వేముల వీరేశం .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతకు మహిళా సమాఖ్య సంఘాలు కీలకమని, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు సొంత భవనాలు అవసరమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపు దిశగా కట్టుబడి ఉందని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రతి పనికి తన వంతు కృషి చేస్తానని, మహిళల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏసు పాదం .భాస్కర్ .వీరార్జున్ రెడ్డి .కొండయ్య .శేఖర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మహిళా సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 19**





తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడినటువంటి ప్రజా ప్రభుత్వానికి మహిళా సాధికారతే ముఖ్య లక్ష్యం అని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. గురువారం నార్కెట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణవెల్లంల, నార్కెట్‌పల్లి మండల కేంద్రం, నెమ్మాని, తిరుమలగిరి, తొండలవాయ్ గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘం భవనాల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.తొండలవాయ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా గ్రామ ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందుబాటులోకి రానుందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ మహిళా సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు సొంత భవనాలు నిర్మించడం ద్వారా వారి సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు సౌకర్యవంతంగా నిర్వహించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా కొనసాగింది.

## విద్యార్థులకు అండగా భీమ్ ఆర్మీ

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 19**

నల్గొండ జిల్లా గంధవారి గూడెం ప్రాంతంలోని ఎస్ ఎల్ బి సి, సి ఓ ఈ గురుకుల పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు జే ఈ ఈ మెయిన్స్ పరీక్షలో విశేష ప్రతిభ కనబరిచారు. చాడ సాహిత్య (85 ), చెట్టుపల్లి సంగీ (84 ), శ్రీ పెరంబుదూరు కుసుమ (79 ), తేజవత్ స్పందన (79 ), ధారావత్ ఇందు (77 ) ఉత్తమ శాతాలతో సత్తా చాటారు. తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్ సూచన మేరకు, భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో ఈ ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజు మాట్లా డుతూ, డా. బి. ఆర్. అంబేద్కర్ గారి ఆలోచనల మేరకు పేద వర్గాలకు చెందిన మట్టిలోని ఆణిముత్యాలను వెలికితీసి వారికి నాణ్యమైన విద్య అందించడం భీమ్ ఆర్మీ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో అంబేద్కర్ గారు కలలుగన్న సమానత్వ రాజ్య నిర్మాణంలో



భాగస్వాములవుతామని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ లలిత కుమారి మాట్లాడుతూ, విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనది చదువు మాత్రమేనని విద్యార్థులకు తెలియజేస్తూ వారిని మరింత ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. తమ సొంత పిల్లల మాదిరిగానే విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**కట్టంగూర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త,** లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సేవలు ఎంతో అభినందనీయమని మండలంలోని దుగినవెల్లి సర్పంచ్ మల్లెబోయిన యాదయ్య అన్నారు. గురువారం మండలం లోని దుగినవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సభ్యులు



బొడ్డుపల్లి వెంకన్నరాజేశ్వరి దంపతులు బొడ్డుపల్లి కోటయ్య లక్ష్మమ్మల జ్ఞాపకార్థం పాఠశాలకు రూపాయలు 9వేలను వెచ్చించి బహుకరించిన నాలుగు ఫ్యాన్లను సర్పంచ్ ఆ పాఠశాల హెచ్ఎం వెంకటరమణ అందజేసి మాట్లా డారు. సమాజ సేవకు లయన్స్ క్లబ్ సభ్యులు కృషి చేయాలని, పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ కోఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్, ఉపాధ్యక్షుడు కల్లూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి పోగుల రాములు, సభ్యులు మన్నెం అంజయ్య, ఉపాధ్యాయులు కరుణాదేవి, లలితా జ్యోతి, లీలావతి, పిఈటి ఐతగోని సైదులు గౌడ్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 19** మండలంలోని చిన్న తుమ్మల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అవులోని భావికి చెందిన కమ్మలపల్లి రాములు, ముక్కామల బక్కయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,సట్టు సత్తయ్య,స్థానిక నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.






## చైర్ పర్సన్ ని కలిసిన మున్సిపల్ సిబ్బంది

**చిట్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**



చిట్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా నూతనంగా ఎన్నికైన పందిరి గీతా రమేష్ లను మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కమిషనర్ దండు శ్రీనివాస్, మేనేజర్ ఫాతిమా లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన పందెనపల్లి సర్పంచ్

**కట్టంగూర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త,**

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అనుచరుడు, మండలం లోని పందెనపల్లి గ్రామ సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు వలిగొండలో జరిగిన కుంభం కుటుంబీకుల ఆత్మీయ కలయికలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే



అనిల్ కుమార్ రెడ్డి పందెనపల్లి సర్పంచిగా ఎన్నిక కావడంపై కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అభినందించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి, ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్ది మంచి పేరు సంపాదించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, వలిగొండ ఎంపీడీఓ గాదె జలంధర్ రెడ్డి, వలిగొండ మాజీ ఎంపీపీ, నాయకులు కుంభం విజయ్ కుమార్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గద్దపాటి వీరేందర్, గద్దపాటి చంద్రశేఖర్, మండల ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ కు ఘనసన్మానం

**చిట్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**



చిట్యాల మున్సిపాలిటీ నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్ పందిరి గీతా రమేష్ ను మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. పెద్ద కాపర్తి ఉపసర్పంచ్ ఓర్సు సైదులు, వార్డు సభ్యులు ఏర్పుల యాదయ్య, సాగర్ల నాగరాజు, ఏర్పుల నరసింహా, భైరవని బిక్షం, బుస్సు మల్లేష్ తదితరులు ఉన్నారు.

# నల్లగొండ జిల్లాకు నూతనంగా స్నిఫర్, ట్రాకర్ శునకాలు చేరిక

## 8 నెలల కఠోర శిక్షణ పూర్తి చేసుకుని

## జిల్లా ఎస్పీని కలిసిన డాగ్ హాండ్లర్లు





**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 19, ప్రభాత వార్త:** నల్లగొండ జిల్లా పోలీసు విభాగానికి భద్రతా పరంగా మరింత బలాన్నిచ్చే విధంగా రెండు ఎక్స్ ప్లోసివ్ గుర్తించే స్నిఫర్ (బిట్టు, చింటూ) శునకాలు మరియు ఒక ట్రాకర్ (సోను) శునకం నూతనంగా చేరినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు. ఈ శునకాలు హైదరాబాద్ సమీపంలోని పోలీస్ డాగ్ ట్రైనింగ్ సెంటర్, (ఐఐటీఏ) మోహినాబాద్ లో ఎనిమిది నెలలపాటు ప్రత్యేక మరియు కఠిన శిక్షణను పూర్తి చేసుకున్నాయి. శిక్షణ సమయంలో ఎక్స్ ప్లోసివ్ పదార్థాల గుర్తింపు, అనుమానాస్పద వస్తువుల తనిఖీ, నేరస్థుల అడుగుజాడల గుర్తింపు, గందరగోళ పరిస్థితుల్లో విధి నిర్వహణ వంటి అంశాలలో శునకాలకు ప్రావీణ్యం కల్పించబడింది. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం డాగ్ హాండ్లర్లు కానిస్టేబుళ్లు ఫకృద్దీన్, సతీష్, దుర్గాప్రసాద్ లు జిల్లా ఎస్పీ మర్యాదపూర్వకంగా కలిసి శిక్షణ విధానం, శునకాల సామర్థ్యాలు, ఫీల్డ్‌లో అవి పనిచేసే తీరు తదితర వివరాలను సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, జిల్లాలో జరిగే దొంగతనాల, మర్డర్ కేసుల విచారణలో ట్రాకర్ శునకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సంఘటన స్థలంలో నేరస్థుల అడుగుజాడలను పసిగట్టి, పోలీసులకు దర్యాప్తులో దిశానిర్దేశం చేయడంలో ట్రాకర్ శునకం సమర్థవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జిల్లాల్లో ఇలాంటి శునకాలు అనేక క్లిష్టమైన కేసుల ఛేదనలో కీలక ఆధారాలను అందించాయని ఆయన అన్నారు. అలాగే, స్నిఫర్ శునకాలు ముఖ్యంగా వి.ఐ.పి.ల పర్యటనలు, భారీ ప్రజాసభలు, ఉత్సవాలు, జాతరలు, ప్రభుత్వ కార్యక్రమాలు మరియు ఎన్నికల సమయంలో ముందస్తుగా తనిఖీలు నిర్వహించడంలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తాయని తెలిపారు. అనుమానాస్పద బ్యాగులు, వాహనాలు, భవనాలు మరియు ప్రాంగణాలలో ఎక్స్ ప్లోసివ్ పదార్థాల గుర్తింపులో ఇవి ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉన్నాయని వివరించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఈ శునకాల సేవలను సమర్థవంతంగా వినియోగించనున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలు మరియు ఆస్తుల రక్షణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ నిఘా వ్యవస్థలతో పాటు శునక దళం వంటి ప్రత్యేక విభాగాలను సమన్వయంతో ఉపయోగించుకుంటూ శాంతి భద్రతలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. నూతనంగా చేరిన ఈ శునకాలతో నల్లగొండ జిల్లా పోలీసు విభాగం మరింత అప్రమత్తంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి అనుమానాస్పద విషయాలను వెంటనే సమీప పోలీసు అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రాము, అడ్మిన్ ఆర్.ఐ సంతోష్, ఆర్ఎస్ఐలు సాయిరాం, సంతోష్, శ్రావణి, అశోక్, హెడ్ కానిస్టేబుల్ కరుణాకర్ తదితరులున్నారు.




# దేవరకొండ మున్సిపాలిటీ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు

దేవరకొండ నియోజకవర్గం మా కుటుంబం ప్రజలు సంతోషంగా ఉండాలనేదే మా సంకల్పం...

ఎమ్మెల్యే బాలునాయక్.



**దేవరకొండ, ఫిబ్రవరి 19 , ప్రభాత వార్త :** దేవరకొండ మున్సిపాలిటీ నూతన పాలకవర్గ బాధ్యతల స్వీకరణ సందర్భంగా నేడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ రోడ్ షో కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ మరియు కుటుంబ సమేతంగా పాల్గొని, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులకు పదవీ బాధ్యతలు చేపట్టిన వారికి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్. ప్రజలే అతని శ్వాస, ప్రజలే అతని ప్రాణం, కన్నీటి బాటల్లో తోడై నడిచినవాడు, కష్టం మాట విన్నంతనే కదిలినవాడు, నినాదం లేకుండానే నిశ్శబ్దంగా విప్లవం చేసినవాడు. అతని మాటల్లో ఆశ ఉంటుంది, అతని చూపులో ధైర్యం ఉంటుంది, అతని అడుగుల్లో రేపటి బాట స్పష్టంగా కనిపిస్తుంది. అందుకే జన మదిలో అతడు ఒక ఆలోచన, జన హృదిలో అతడు ఒక అనుభూతి, కాలం మారినా, తరాలు మారినా, మారనిది అతనిపై ప్రజల విశ్వాసమే. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి చూసుకుంటా. దేవరకొండ నియోజకవర్గం మా కుటుంబం ప్రజలు సంతోషంగా ఉండలనేదే మా సంకల్పం.

# యూరియా యాప్ మాకొద్దు..

## రైతులు బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు

## యాప్ కష్టాలపై రగిలిపోతున్న అన్నదాతలు

## స్మార్ట్‌ఫోన్‌లేని, చదువురాని రైతుల పరిస్థితి దారుణం

## క్షణాల్లోనే స్టాక్ మొత్తం బుకింగ్



**పెద్ద అడిశర్ల పల్లి,19 ఫిబ్రవరి ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రైతులకు యూరియా తిప్ప లు తప్పడంలేదు. మొన్నటివరకు క్యూలతో గోసపడ్డ రైతులకు.. ఇప్పుడు యూరియా యాప్‌తో కష్టాలు మరింత పెరిగాయి. యాప్ కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ నాయకులు రైతులు రోడ్ ఎక్కి ధర్నా నిర్వహించారు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో గురువారం నాడు కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారిపై అంగడిపేట స్టేజి వద్ద యూరియా బస్తాలతో టిఆర్ఎస్ నాయకులు రైతులు నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాప్‌ను రద్దు చేసి పాత విధానంలోనే యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లో అన్ని మండలాల్లో స్టాక్ వచ్చిన 35 సెకండ్లలోనే బస్తాలు మాయం కావడంతో ఆందోళనకు దిగారు. పీఏ పల్లి మండలం లో 444 బస్తాల యూరియా స్టాక్ రాగా యాప్‌లో బుక్ కాలేదు. కొద్ది సమయం తర్వాత సమస్యను పరిష్కరించగా క్షణాల్లోనే ఇతర ప్రాంతాల రైతులకు యూరియా బుక్ కావడంతో రైతులు నిరసన చేపట్టారు. ఇలా ఎక్కడ చూసినా రైతులు యాప్‌కు వ్యతిరేకంగా ధర్నాలకు దిగుతున్నారు. పలు ఫర్టిలైజర్ షాపుల్లో యూరియా నిల్వలను యాప్‌లో చూడగా 'జీరో' చూపించడంతో రైతులు ఆందోళనకు చెందుతున్నారు, యూరియా లోడ్ ఫర్టిలైజర్ దుకాణానికి రాగానే డీలర్ ఆన్‌లైన్‌లో నమోదు చేసిన పది నిమిషాల్లోనే అందుబాటులో ఉన్న రైతులు ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకొని తీసుకెళ్తున్నారని, మిగతా వారికి దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో యూరియా యాప్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు, రైతులు ఇబ్బంది పడుతున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది. రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వలో చలనం లేదు, రైతు రాజ్యం కాదు.. కాంగ్రెస్ పార్టీ దగా రాజ్యం, కాంగ్రెస్ పార్టీ కి ఓటేస్తే పాత రోజులు వస్థాయని కేసీఆర్ గారు ఎప్పుడో అన్నారు, కేసీఆర్ అన్న మాటనే నిజమైంది అని ఇప్పుడు రైతులు గుర్తు చేసుకుంటున్నారు, 2 లక్షల రుణమాఫీ అన్నారు, రుణమాఫీ పూర్తి గా చేయకుండా రైతులను మోసం చేసారు. 15000 రైతు భరోసా అని చెప్పి ఉన్న రైతుబంధు ఎగొట్టారు, వడ్లకు 500 బోనస్ అని చెప్పారు దాని ఊసే లేదు. వ్యవసయానికి 24 గంటల కరెంట్ అని చెప్పి రోజు నాలుగైదు సార్లు కోతలు పెడుతున్నారు, మహిళలకు 2500 ఏమయ్యాయి, తులం బంగారం ఎక్కడ పోయింది, ఇంట్లో అవ్వ తాత లకు ఇద్దరికీ ఇస్తామన్నా 4000 పెన్షన్ ఏమైంది, యూరియా యాప్ తో కాకుండా డైరెక్ట్ గా రైతులకు యూరియా అందించాలి ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్పంచులు కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రాయన బోయిన శీను, ఆడెపు నగేష్, మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, మండల నాయకులు గణపురం శంకర్, కృష్ణారెడ్డి, మాద సుధాకర్ గౌడ్, దీపావత్ నరేందర్, నారాయణదాసు వెంకన్న, పేర్ల నాగేంద్రబాబు, చిలుముల అనిల్, తాళ్ల విష్ణు, రామావత్ శీను, పేర్ల రవి, ధర్మపురం కోటేష్, పాల్గొన్నారు.

# న్యూ పబ్లిక్ మేనేజ్మెంట్ ఎన్జీ కళాశాలలో విస్తృత ఉపన్యాసం

## అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గీతా నాయక్ ఇస్లావత్

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 19, ప్రభాత వార్త:** నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి ) నల్గొండలో గురువారం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంతటి శ్రీనివాసులు అధ్యక్షతన ప్రభుత్వ పాలన విభాగశాఖ ఆధ్వర్యంలో విస్తృత ఉపన్యాసమును ఘనంగా కొనసాగించారు ఈ విస్తృత ఉపన్యాసానికి ముఖ్య అతిథిగా హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రభుత్వ పాలన శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గీతా నాయక్ విస్లావత్ న్యూ పబ్లిక్ మేనేజ్ మెంట్ అనే అంశంపై విస్తృత ఉపన్యాసం ఇచ్చారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గీతా నాయక్ విస్లావత్ మాట్లాడుతూ.. ఆర్థిక సంస్కరణలో భాగంగా సాంప్రదాయ పద్ధతులను వదిలేసి ఆధునిక పద్ధతులు అనుసరించడం వల్ల ఆర్థిక అభివృద్ధి జరిగి ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినర్ డాక్టర్ మునిస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ బత్తిని నాగరాజు, చరిత్ర శాఖ విభాగాధిపతి డాక్టర్ బట్టు కిరీటం, రాజనీతి శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ అదే మల్లేశం, ప్రభుత్వ పాలన శాఖ విభాగాధిపతి మరియు చరిత్ర ఉపన్యాసకులు నర్సింగ్ కోటయ్య , ప్రభుత్వ పాలన శాఖ అధ్యాపకులు డాక్టర్ అంకూసు, మరియు ఇతర అధ్యాపకులు ఎండీ హబీబ్, కే నాగరాజు, జె దినేష్, హస్రత్ బేగం, మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శివాజీ మహారాజ్ జయంతి సంబరాలు

## ముఖ్య అతిథిగా హాజరైనా దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త :** శివాజీ మహారాజ్ ధైర్యం, దేశభక్తి, స్వరాజ్య స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలో శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మహా ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విదేశీ పాలనకు ఎదురొడ్డి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించిన మహాయోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్, అదేవిధంగా దేశ ప్రజలు అందరూ ఆయన ని స్ఫూర్తిగా తీసుకొని దేశ రక్షణలో మీవంతు కృషి చేయాలనీ ముఖ్యంగా యువత ముందుండాలి అని ఆయన అన్నారు. విదేశీ పాలనకు ఎదురొడ్డి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించిన మహా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు.



# అత్యున్నత వైద్య విద్య పరిశోధన సంస్థగా ఎయిమ్స్

## భువనగిరి ఎంపీ, ఎయిమ్స్ బోర్డు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



**బీబీనగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

తెలంగాణలో అత్యున్నత వైద్య సేవలు విద్యా పరిశోధన రంగాలలో బీబీనగర్ ఎయిమ్స్ మరింత పురోగమించేందుకు కావలసిన చర్యలు తీసుకుంటున్నట్లు భువనగిరి పార్లమెంట్ సభ్యులు, ఎయిమ్స్ బోర్డు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఆల్ ఇండియా ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఎయిమ్స్ ఆస్పత్రిలో) గురువారం జరిగిన 6వ ఇన్స్టిట్యూట్ బోర్డు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో గవర్నింగ్ బాడీ, స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ, స్టాండింగ్ అకాడమిక్ కమిటీ, స్టాండింగ్ సెలక్షన్ కమిటీ, స్టాండింగ్ ఎస్టేట్ కమిటీ, హ్యూమన్ రిసోర్స్ సబ్ కమిటీ ఏర్పాటు అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ఈ కమిటీల ఏర్పాటు ద్వారా సంస్థ పరిపాలన బలోపేతం కావడం, ఆర్థిక పారదర్శకత పెరగడం, విద్యా ప్రమాణాలు మెరుగుపడడం, నియామక ప్రక్రియ సక్రమీకరణ జరగడంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సమావేశం ఇన్ స్టిట్యూట్ బాడీ అధ్యక్షులు చంద్రశేఖర్ మహా దేరోరా మేశ్రమ్ అధ్యక్షన జరిగింది. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు కే. లక్ష్మణ్, ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమితా అగర్వాల్ సభ్యులు త్రీతంకర్ దేబ్, పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఇంటర్నల్ మెడిసిన్ విభాగపతి సంజయ్ జైన్, కేమ్ ఆసుపత్రి రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ సిఎస్ యజనిక్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి...స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ ఆసుపత్రిలో స్థానికులకు 25 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమితా అగర్వాల్ తో మాట్లాడుతూ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలిపారు. అవుట్ స్టోర్స్ ఉద్యోగాల్లో ఇప్పుడు తీస్తున్న డ్రా పద్ధతిలో కూడా స్థానికులకు 25 శాతం ఉద్యోగాలు కల్పించాలని ఈ విషయాన్ని పదే పదే ఎందుకు చెబుతున్నామంటే ఇక్కడి రైతులు ఎయిమ్స్ కోసం తమ భూములు కోల్పోయారని తెలిపారు. ఈ విషయాన్ని బోర్డు సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి సంధి గారి బస్వయ్య, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, వార్డ్ సభ్యులు, నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేద కుటుంబానికి సన్ రైస్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

**బీబీనగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**



మండలంలోని రహీం ఖాన్ గూడెం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ పేర బోయిన లక్ష్మీనారాయణ భార్య పేరబోయిన మంగ అనారోగ్యంతో బాధపడుతుండగా ట్రస్ట్ సభ్యులు ఆల్వ వీరా రెడ్డి ద్వారా సన్ రైస్ చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించగా గురువారం ట్రస్ట్ ద్వారా 20వేల రూపాయల నగదును అందజేశారు. గత కొంతకాలంగా పేర బోయిన మంగ కిడ్నీలు చెడిపోవడంతో ఇప్పటివరకు 130 సార్లు దయాలసిస్ జరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సన్ రైస్ చారిటబుల్ ట్రస్ట్ అభాగ్యులకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా వీరారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యల్లం రాజు సుందర రావు, మోపర్తి శ్రీకాంత్, తల బోయిన కృష్ణ, దేశ బోయిన ఐలయ్య, నాగెల్లి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యులకు పాత్ర కీలకం

## జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎన్. శోభారాణి

**బీబీనగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

గ్రామీణ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర ఈమెకమని యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎన్. శోభారాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న వార్డు సభ్యుల శిక్షణ తరగతులలో పాల్గొని మాట్లాడారు. వార్డు సభ్యులకు పంచాయతీ రాజ్ వ్యవస్థ కీలకమైన బాధ్యతలు కట్టబెట్టిందన్నారు. వార్డుల్లో సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం గ్రామసభల నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పథకాల అమలు, రికార్డుల




నిర్వహణ తదితర అంశాలపై వార్డు సభ్యులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వార్డు సభ్యులు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ పట్టణంలో అన్ని వసతులు కల్పించి సుందరంగా తీర్చి దిద్దుతా..



**వలిగొండ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

:వలిగొండ పట్టణంలో అన్ని వసతులు కల్పించి సుందరంగా తీర్చిదిద్దానని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక శివాలయం వద్ద నుండి పీర్ల కొట్టం వరకు 45 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం భువనగిరి చిట్యాల ప్రధాన రహదారి వెడల్పు పనులను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వలిగొండ మండలంలో వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. వలిగొండ పట్టణ కేంద్రంలోని రోడ్డు వెంట ఉన్న చిరు వ్యాపారులకు, డబ్బాలు వేసుకొని వ్యాపారం చేస్తున్న వారికి పునరావాసాన్ని చూపిస్తామని అన్నారు. రోడ్డు వెడల్పు కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన అన్నారు.సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, ఉపసర్పంచ్ మల్గ మాధవి, తహసిల్దార్ దశరథ, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, వీఆర్పి

# దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని న్యాయవాదుల నిరసన

**రామన్నపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

నల్లగొండకు చెందిన ప్రముఖ న్యాయవాది నరేష్ ఇంటిపై జరిగిన దాడిని నిరసిస్తూ గురువారం రామన్నపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఎ మజీద్ మాట్లాడుతూ న్యాయవాది నరేష్ ఇంటి పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి భారీ నష్టాన్ని కలిగించారని, అలాగే వారి కుటుంబ సభ్యులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని ఆయన తెలిపారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి తక్షణమే కఠినమైన చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆయన కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో



బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగు లయ్య, ఉపాధ్యక్షుడు యాదయ్య, సీనియర్ న్యాయవాదులు యాదగిరి స్వామి, కాంపాటి యాదగిరి, హనుమంతు గౌడ్ , కేమ రామదాసు, అశోక్ కుమార్ బర్ల డేవిడ్, పాల్వంచ జగతయ్య, లింగయ్య, సంగిశెట్టి బాలరాజు, స్వామి, ఏళ్ల శ్రీశైలం, దినేష్ కుమార్, కోనూరు శ్రీనివాస్, మామిడి వెంకట్ రెడ్డి, రమేష్ ,అజీజ్, సతీష్ రెడ్డి, మణికంఠ ,సురేష్ ,శంకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ వెంటనే విడుదల చేయాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకులు బాల్క సుమన్ ను అక్రమంగా అరెస్టు చేయడానికి ఖండిస్తూ వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన నిష్పక్షపాతంగా ఉండాల్సిన రిటర్నింగ్ అధికారులు, పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకుల కనుసైగలకు తలొగ్గి పనిచేయడం ప్రజాస్వామ్య వ్యవస్థల పతనానికి సాంకేతమన్నారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలో మారిపోయిందని ఆరోపించారు. బాల్క సుమన్ తో పాటు పార్టీ సీనియర్ నేతలను, కార్యకర్తలను పోలీసులు వేధించడం ఆపాలని, వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలి

**మోత్కూర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

పట్టణంలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం స్వప్న అన్నారు. గురువారం పట్టణంలోని మొదటి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య లక్ష్మి పథకం అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా లబ్ధిదారులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత కమిటీ సభ్యులపై ఉందన్నారు. ముందుగా ఆరోగ్య లక్ష్మి కమిటీ అధ్యక్షుడిగా 1వ వార్డు కౌన్సిలర్, వైస్ చైర్మన్ పర్రేర్ల వెంకన్నను నియమించారు.ఈ కార్యక్రమంలో సీడీపీవో యామిని మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో ఆరోగ్య లక్ష్మి పథకం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు.నూతన కమిటీ అధ్యక్షుడు పర్రేర్ల వెంకన్న మాట్లాడుతూ, పట్టణంలో ప్రతి లబ్ధిదారునికి పౌష్టికాహారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్, 11వ వార్డు కౌన్సిలర్ కరుపోతుల వెంకన్న, సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు పాల్గొన్నారు.



## సేంద్రీయ సాగుతో అధిక దిగుబడులు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:.**

జీవవైవిధ్యంతోపాటు మానవాళి మనుగడ, ఆరోగ్యకరమైన నేల పరిరక్షణకు దోహదం చేసే సేంద్రియ సాగుపై రైతులు అవగాహన కలిగి ఉండాలని దామరచర్ల మండల వ్యవసాయ అధికారి మేకల రుషేంద్ర మణి అన్నారు. శుక్రవారం మండలంలోని రైతు వేదికలో సేంద్రియ వ్యవసాయం పై రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంపై రైతులకు కలిగే ప్రధాన లాభాలు, తక్కువ పెట్టుబడి, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు, పర్యావరణ పరిరక్షణ, నేల కాలుష్య నివారణ, మార్కెట్ డిమాండ్ కనుగు నంగా మంచి ధర, జీవ వైద్యంతో పర్యావరణ పరిరక్షణ, సెమీ ఆర్గానిక్ పద్ధతులతో సేంద్రియ విధానాల



ద్వారా పంటలు పండించడం వలన కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు రూపావత్ పార్వతి, అజ్మీరా సైదులు నాయక్, నర్సాపురం సర్పంచ్ సపావత్ హట్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టిక ఆహారం

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 19ప్రభాతవార్త**



ఉన్న ఊరికి, చదువుకున్న పాఠశాలకు,పాఠశాల మౌలిక సౌకర్యాల తోడ్పాటుకు ఎంతో,కొంత సహాయం చేయాలన్న తపనతో, గురప్ప గూడెం గ్రామ సర్పంచ్ పందిరి మారయ్య, స్వచ్ఛందంగా పాఠశాల విద్యార్థులకు ప్రతి నెలలో ఒకసారి,మాంసపు ఆహారం అందించాలని ఉద్దేశ్యం తో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మక్కపాటీ శ్రీనివాస రావు, శేఖర్ రెడ్డి ల,సహకారం తో, విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు,వార్డు సభ్యురాలు లలితమ్మ సహకారం తో విద్యార్థులకు కుర్చీలను అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సర్పంచ్ ను శాలువాతో సన్మానించిన అభినందనలు తెలిపారు.

## ఐపిఈ లో ఉన్నత ఫలితాలు సాధించాలి

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 19ప్రభాత వార్త**



ఐపిఈ (202526 ) ఇంటర్ పబ్లిక్ పరిక్షలు ఫిబ్రవరి 25 నుంచి, మార్చి 17 వరకు రెండవ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 26 నుంచి మార్చి 18 వరకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరగనున్నట్లు ఎంఈఓ వెంకటమ్మ తెలిపారు. అందుకు ఇంటర్ చదువుతున్న మాడుగులపల్లి కేజీబివి విద్యార్థులు చక్కగా చదివి, ఇంటర్ లో ఉన్నత ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు వారికున్న సందేహాలను ఉపాధ్యాయుల నడిగి నివృత్తి చేసుకోవాలని, పరీక్షల వేళ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. వారి వెంట పాఠశాల ఎస్ ఓ సునీత, ఉపాధ్యాయులు తదిత రులున్నారు.

## ఘనంగా సాంబశివరావు జయంతి వేడుకలు

**తిరుమలగిరి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.**



సామాజిక ఉద్యమకారుడు సాంబశివరావు 74వ జయంతిని తిరుమలగిరి మండల కేంద్రంలోని పూలే చౌరస్తాలో గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపట ానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట ్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి దళిత బహుజన చైతన్యం కోసం అహర్నిశలు శ్రమించిన సాంబశివరావు సామాజిక ఉద్యమ సూర్యుడని కొనియాడారు. జీవితాంతం దళిత బహుజనుల హక్కుల సాధన కోసం పోరాటాలు సాగించిన మహనీయుడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య నాయకులు కొత్తగట్టు యాదగిరి, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ కందుకూరి సోమన్న మాదిగ, సామాజిక ఉద్యమకారులు పత్తేపురం యాదగిరి, చేను శ్రీనివాసులు, బీజేపీ జిల్లా కార్యవర్గ నాయకులు పోరెల్ల లక్ష్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా కోసం చర్యలు చేపట్టండి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19. ప్రభాతవార్త:.**



మిర్యాలగూడ నియోజకవర్గంలోని ఆయకట్టు ప్రాంతాలలో సాగు చేస్తున్న పంటలకు అవసరమైన అదనపు యూరియా సరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారులకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బీఎల్ఆర్ ) సూచించారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్, అన్ని మండలాల వ్యవసాయ అధికారులతో యూరియా లభ్యతపై రైతులతో కలిసి సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా వినియోగం రానున్న వారం రోజుల్లో అధికంగా ఉంటుందని కీలకమైన ఈ తరుణంలో యూరియా అదనపు స్టాక్ ను సొసైటీలకు సరఫరా చేసేలా జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడినట్లు తెలిపారు. వెంటనే సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రైతులు అప్రమత్తంగా ఉండి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యూరియా నిలవాలని బట్టి బుక్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఏ డి ఏ సైదా నాయక్,మండల వ్యవసాయ అధికారులు రుషేం ద్రమని, సరిత, ఏ ఈ ఓ లు అజ్మీరా సైదులు నాయక్, పార్వతి, రమేష్ నాయక్ తదితరులున్నారు.

## ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో హిందువులు ఐక్యం కావాలి

**ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



నిరంకుశ పాలన సాగిస్తున్న మొఘల్ రాజులపై దండెత్తిన ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో హిందువులు ఐక్యం కావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి పిలుపునిచ్చారు. హిందూవాహిణి ఆధ్వర్యంలో గురువారం మిర్యాలగూడలో జరిగిన శివాజీ మహారాజ్ జన్మదినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివాజీ చరిత్రని భవిష్యత్ తరాలకు తెలియపర్చి ఐక్యత సాదించాలని అన్నారు. అనంతరం ప్రధాన వీదుల్లో శివాజీ విగ్రహం ఊరేగింపు చేపట్టి భారీ ఏక్త ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందు వాహిణి జిల్లా అధ్యక్షులు పెద్ద బోయిన రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు పందిరి మహేష్, నాయకులు మాచెట్టి రాజేష్, రావుల నాగరాజు, శివ, జగన్, మోహన్, చరణ్,బిజెపి నాయకులు రేపాల పురుషోత్తం రెడ్డి, టూ టౌన్ అధ్యక్షులు పెద్ద బోయిన వెంకటేశ్వర్లు, చెరుపల్లి కరుణాకర్, గూడూరు శ్రీనివాస్, ఉమాకర్ రెడ్డి, హరిప్రసాద్, కరుణాకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ



## గౌడ సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తా చేస్తా

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో 37వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన పెద్ది శ్రీనివాస్ గౌడ్ కి మిర్యాలగూడ డివిజన్ గౌడ సంఘం భవనంలో సంఘం అధ్యక్షుడు గుండు శ్రీరాములుగౌడ్ అధ్యక్షతన సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్పెద్ది శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం బలోపేతానికి తనవంతుకు చేస్తానన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కాకునూరి బసవయ్య గౌడ్, గుండు నరేందర్ గౌడ్, రాములుగాడ్, చౌగానే వెంకన్న గౌడ్, ఐతగాని సత్యంగౌడ్, పెద్ది సైదులు గౌడ్, ఉదయ భాస్కర్ గౌడ్, గాధగోని మహేష్ గౌడ్, కప్పల సనత్ శ్రవణ్ కుమార్, గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం శక్తితో ఏదాగాలి

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 19ప్రభాతవార్త**



మల్లు వెంకటరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో,గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనం లో, ట్రస్ట్ చైర్మన్ నర్సింహా రెడ్డి ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, గ్రామీణ మహిళలు,ఆత్మ గౌరవం తో, స్వయం కృషితో, శ్వశక్తి తో,ఆర్థికంగా ఎదిగేందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగ పడుతుందని, మండల వ్యాప్తంగా మహిళలు ఈ శిక్షణ ను సద్వినియోగించు కోవాలని మాట్లాడారు. కార్యక్రమం లో వారి వెంట సీపీఎం నాయకులు, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు పుల్లెం ల శ్రీకర్, దేవి రెడ్డి అశోక్ రెడ్డి,, మల్లా రెడ్డి, సీతరాం రెడ్డి, మహిళలు తదితరులున్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధాబాలుకు ఘన సన్మానం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధ బాలకృష్ణ ను బహుజన ఉద్యోగులు గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ మాట్లాడుతూ జనరల్ స్థానంలో బీసీ కి కేటాయించడం హర్షణీయం అన్నారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపినాయక్,సోమలింగం,గుర్రం రమేష్, మెండే వెంకట్ యాదవ్,అంబటి శ్రీనివాస్ నాగరాజు,వీరనారాయణ,శ్రీనివాస్ నాయుడు, పున్నవిజయ్, సాంబశివరావు, రచ్చ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



# పాత విధానంలోనే రైతులకు యూరియాను అందించాలి

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రైతులం దరికీ పాత పద్ధతిలో యూరి యా అందించి రైతుల ఇబ్బందు లు తొలగించాలని టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు, న్యాయవాది నగేష్ రాథోడ్ అన్నారు. హుజూర్ నగర్ పట్ట ణం లోని పిఎసిఎస్ వద్ద బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు యూరి యా యాప్ ను తొలగించి పాత పద్ధతి లోనే రైతులకు యూరి యా ను అందించాలని స్థానిక రైతులతో కలిసి నిరసన ను తెలిపారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు, న్యాయవాది నగేష్ రాథోడ్ మాట్లాడుతూ యాప్ విధానం వలన నిరక్ష రాస్యులైన పేద రైతులు యూరియా ను సాంకే తికంగా యాప్ లో బుక్ చేసు కోలేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదో విధంగా రైతులు యూరియా బుక్ చేసుకున్న వేరే ప్రాంతాల నుండి రవాణా చేసుకోలేక అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం యూరియా సప్లై ను పెంచి పాత విధానంలోనే రైతు లకు యూరియా ను అందించి రైతుల సమస్యలను పరిష్క రించాలన్నారు. ఈ యాప్ విధా నం దళారులను ప్రోత్సహించే విధంగా ఉందని ఆరోపించారు. యాప్ విధానం వలన అధికారు ల కు దగ్గరగా ఉన్న నాయకుల కు స్టాక్ ఎప్పుడు వస్తుందో ముందే తెలిసి పోయి వారే యూరియా ను క్షణాలలో బుక్ చేసుకొని పరోక్షంగా బ్లాక్ దందాకు తెరలేపుతున్నారని అన్నారు. యూరియా తీవ్ర కొరత వలన రోజు రోజు కు ప్రభుత్వం మీద వ్యతిరేకత అధికం కావడం వలనే ఈ యాప్ విధానం ను తీసుకొచ్చి వారి తప్పు లను కప్పిపుచ్చు కొనే ప్రయత్నం చేస్తున్నారే తప్ప రైతుల ఇబ్బందులు మాత్రం అలాగే ఉన్నాయని



అన్నారు. దుకాణంలలో లేని యూరియా యాప్ లలో ఎలా ఉంటుందని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యా ప్తంగా 13.42 లక్షల ఎకరాలలో రైతులు పంటలను సేద్యం చేసుకుంటున్నారని అందులో వరిని 13.19 లక్షల ఎకరాలలో సేద్యం చేస్తున్నారని ప్రతి ఎకరానికి రెండు బస్తాల చొప్పున రైతులకు యూరియా అవసరం అవుతుందని ప్రభు త్వం అధికారులు రైతులకు సకాలంలో యూరియా ను అందించలేక పొట్ట దశ కు వచ్చి న వరి ఎండిపోతున్నాదని పేర్కొన్నారు. తెలంగాణ లో వంట గ్యాసును బుక్ చేసుకోవ డానికి వినియోగదారులకు పెట్టిన విధంగా టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా యూరియా ను బుక్ చేసుకోనే విధంగా మార్పు చే యాలన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు బాణావత్ వెంకటేశ్వర్లు నాయ క్, భూక్య చంద్రమోళి నాయక్, ఇస్లావత్ బాలాజీ పవర్, మెరిగ సాయికుమార్ కృష్ణారెడ్డి, సోమ గాని మల్లయ్య, వెంకట్రాం తది తరులు పాల్గొన్నారు




## అదానీ పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**పాలకీడు ఫిబ్రవరి, 19, ప్రభాతవార్త**

పాలకీడు మండలంలోని శూన్య పహాడ్ గ్రామంలో అదానీ పౌండేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ వైద్య శిబిరాన్ని సర్పంచ్ రమావత్ నీమా నాయక్ ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అదానీ పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు గ్రామస్తులు ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని అన్నారు. జలుబు జ్వరం కీళ్ల నొప్పులు షుగర్ బీపీ వ్యాధి గ్రస్తులకు అనుభవజ్ఞులైన వైద్యులచే వైద్య సేవలు చెయ్యడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శూన్యపహాడ్, సర్పంచ్, రమావత్ నీమా నాయక్, డాక్టర్లు ,మేకల లలిత రాణి, పీవీ ప్రణీత్, అదానీ పౌండేషన్ సిఎస్ ఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్, రాజాబాబు, పంచాయతీ కార్యదర్శి రావుల నరేందర్, వాలంటరీస్ ధీరవత్ రవి నాయక్ ఇంద్రపల్లి మురళీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



**నేరేడుచర్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి కోరారు ఆయన గురువారం నేరేడు చర్లలో వ్యవసాయ శాఖలో యాంత్రికరణ లో భాగంగా లబ్ధిదారులకు కల్టివేటర్లు కేజీ వీల్స్ పంపిణీ చేసి , గ్రోమోర్ కేంద్రాన్ని తనిఖీ చేసిఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు శిబిరంలో వ్యవసాయ అధికారి జావేద్ తో కలిసి పాల్గొన్నసందర్భంగా మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ వలన ప్రభుత్వ పథకాలు పొందడానికి హరువులు అవుతారని, ఫసల్ బీమా పీఎం కిసాన్ రుణాల మంజూరు తదితర పథకాలు సత్వరంగా అందుతాయి అన్నారు, ఆధార్ కార్డు మాదిరిగానే ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్యను అందించేలా కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను చేపట్టిందని పేర్కొన్నారు, వ్యవసాయ యాంత్రీకరణలో రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఫర్టిలైజర్ యాప్ గురించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు, వ్యవసాయ విశ్వవిద్యాలయం సూచనల ప్రకారం యూరియాని వాడాలని అధిక యూరియా ను వాడడం వలన తెగుళ్లు చీడపీడలు అధికం అవుతాయని భూమి సమతుల్యత దెబ్బతింటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నేరేడు చర్ల మున్సిపాలిటీ చైర్మన్ కొనతం చిన వెంకటరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీసీ నేత ధనుంజయ నాయుడు

**పాలకీడు ఫిబ్రవరి, 19, ప్రభాతవార్త**



పవిత్ర రంజాన్ మాసం ఆరంభం సందర్భంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఉపవాస దీక్షలకు ఉపక్రమించిన ముస్లిం సోదర సోదరీమణు లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తునట్టు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పేరూరి నాగయ్య గొర్రె శ్రీనివాస్ యాదవ్, బుర్రి చంద్రయ్య కొండా శ్రీనివాస్ గౌడ్ లతో కలసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పవిత్ర ఉపవాస దీక్షలతో, ప్రత్యేక ప్రార్థనలతో, దైవభక్తితో సాగే రంజాన్ మాసంలో ఆధ్యాత్మికత, భక్తి భావన వెల్లివిరుస్తుందని రంజాన్ మాస ఉపవాస దీక్షల సందర్భంగా ప్రజల నడుమ శాంతి సామరస్యాలు, సౌభ్రాతృత్వ భావనలు మరింతగా పెంపొందాలని, ఆ దేవుని కృప ప్రజలందరి మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి భాను ప్రకాష్

**నేరేడుచర్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నే నాణ్యమైన, అత్యుత్తమమైన విద్యాబోధన లభిస్తుందని జిల్లా ఇంటర్మీ డియట్ విద్యాశాఖ అధికారి భాను ప్రకాష్ అన్నారు, గురువారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ పి వెంకటరమణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం లో పాల్గొని మాట్లాడుతూప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వం అన్ని వసతులు, సౌకర్యాలు ఉచిత పుస్తకాలు అందిస్తూప్రోత్సహిస్తుందన్నారు.పిల్లల తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రతిరోజు కళాశాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గత సంవత్సరం తమ కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించిందని ఈ సంవత్సరం మరింత అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అడ్మిషన్ మరింత పెంచేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. అనంతరం ఇటీవల కళాశాలలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో విజేతలకు బహుమతులను అందజేశారు. మూడు మండలాలలో మొదటి స్థానంలో నిలిచిన గరేడేపల్లి జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి ఎం. బ్రహ్మచారికి రూ 2016 రెండవ బహుమతి శ్రీవాణి, పినాకిల్ పాఠశాలల విద్యార్థులు రూ 1016 మూడో బహుమతి జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల రూ 516 నగదు బహుమతులు పంపిణీ చేశారు.కార్యక్రమం లో నేరేడుచర్ల మండల విద్యాధి కారి సత్యనారాయణ రెడ్డి, ఎస్సై రవీందర్ నాయక్, ఆయా పాఠశాలల ఇన్చార్జి ఉపాధ్యాయులు సత్యనారాయణ, కోటేశ్వరరావు, హరికృష్ణ, జగదీష్, శ్రవణ్ కుమార్, సూపరిండెంట్ నరసింహ, కళాశాల అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, ప్రణతి, కే ఎల్ ఎన్ రావు పాల్గొన్నారు



## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

**నేరేడుచర్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



హిందూ స్వరాజ్య స్థాపకుడు ధర్మ రక్షకుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని నేరేడుచర్ల మండలంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు, మండలంలోని పెంచికల్ దిన గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షుడు చిలక రాజు కరుణాకర్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి, నేరేడుచర్లలో హిందూ వాహిని ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఆయా కార్యక్రమాలలోసర్పంచ్ నర్సింగ్ చిన్నసోములుగ్రామ కార్యదర్శి పోలిశెట్టి శ్రీనివాస్ రావుమాజీ సర్పంచ్ సుంకరి శ్రీ రామ్ మూర్తిమాజీ ఎంపీటీసీఎల్లబోయిన లింగయ్యసహకార సంఘం చైర్మన్ శాఖమూరి శ్రీకాంత్ రామినేని హరీశ్,ఎం ఆర్ పి ఎస్ మండల అద్యక్షులుఏడవల్లి అరుణ్ కొత్తపల్లి సైదులు చిలకరాజు చైత న్యఎల్లబోయిన భాను ప్రకాష్ గంట సంపత్ బుర్రి శివ,కాల్వ సైదులు,సరికొప్పుల నాగేశ్వరరావు,దేవిరెడ్డి నాగిరెడ్డి,బొరిగొర్ల సాయి,కొణతం నాగిరెడ్డి,రాపోలు నవీన్, తక్కెళ్ళ నాగార్జున,తాళ్ల నరేందర్ రెడ్డి,బాల వెంకటేశ్వర్లు, వంశీ, మణిబాబు, లోకేష్, ఊరిముళ్ళ రామ్మూర్తి,పల్లెపంగ నాగరాజు, జగతయ్య, బైరెడ్డి శ్రీనివాస రెడ్డి,ఇంజమూరి రాములు,జూలూరి అశోక్,రాము పెండెం హరిబాబు సుంకరబోయిన సందీప్ మధ్యల అభినవ్..బుర్రి అభిలాష్ బుర్రి యశ్వంత్ఏర్పుల యువ సాయి,నాయిని చరణ్ తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కౌన్సిలర్ కు సన్మానం.

**మఠంపల్లి. ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో హుజూర్నగర్ ఆరో వార్డు కౌన్సిలర్ గా సిపిఎం పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందిన శీలం నాగమణి శీను ను గురువారం మఠంపల్లి మండల సిపిఎం పార్టీ, సిఐటియు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం లో ఘనంగా సన్మానించారు సన్మానించిన వారిలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ మాలోతు బాలు నాయక్ సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోటేశ్వరి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, మైసయ్య లక్ష్మణ్ నాయక్ కొండా నాయక్ తదితరులు పాల్గొన్నారు



# వీరత్వానికి చిరస్మరణీయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్..



**ఆలేరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**

వీరత్వానికి చిరస్మరణీయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని మాజీ డీసీసీబీ అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శివాజీ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా గురువారం ఆలేరు మండలం మంతపురి గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంతపురి గ్రామ యువత ఐక్యమత్యంతో శివాజీ మహారాజ్ ఆశయాలను సాధించాలని కోరారు. యువత పూర్తి సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్‌పేట్‌లో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆలేరు పట్టణంలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో 8వ వార్డు కౌన్సిలర్ బోట్ల సంపత్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం, స్వరాజ్య సాధన కోసం చేసిన త్యాగాలు యువతకు స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. అనంతరం స్థల దాత కుళ్ళ సత్తయ్యను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో రామకృష్ణ కళాశాల ప్రిన్సిపాల్ బండి రాజుల శంకర్, కందుల శంకర్, పెరపు రాములు, పల్లె సంతోష్, వెంకన్న, కస్తూరి వెంకటేష్, నర్సింహులు, కుండే సంపత్, వట్టిపల్లి సిద్ధిమలయ్య, పర్శి నరేశ్, దొంతుల సరేష్, వస్పరి భాను, జగన్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ తో రైతులకు అవస్థలు



**తుర్కపల్లి (మోటకొండూర్ )ఫిబ్రవరి 19, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ రైతులకు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. మండలంలోని యూరి యా ఉన్నట్లు యాప్ లో చూపిస్తున్న రైతులు బుకింగ్ చేసుకోలేక పోతున్నారు.యూరియా యాప్ కోసం రైతులు పనులు మానేసి చూసుకో వాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో అర్థం కావడం లేదని రైతులు వాపోతున్నారు వెంటనే యూరియా యాప్ ను నిలిపివేసి పాత పద్ధతిలోనే యూరియా రైతులకు అందించాలని రైతులు అధికారులను కోరారు యూరియా యాప్ లు రైతులకు బుక్ చేసుకో రాక యూరియా కోసం నాలుగు, ఐదు రోజులుగా తిరుగుతున్న రైతులు యూరియా యాప్ రైతులకు ఉపయోగ పడకుండా ఇప్పుడు రైతన్నలకు తలనొప్పిగా మారుతుంది యాప్ వాడకం పై కనీసం అవగాహన కల్పించకపో వడం రైతులు తీవ్ర ఇబ్బం దులను ఎదుర్కొం టున్నా రు. రైతులకు ఈ యాప్ ఎలా ఉపయోగించాలి నమోదు ప్రక్రియ ఏ విధంగా ఉంటుంది సమస్యలు వస్తే ఎవరిని సంప్రదించాలి అనే అంశంపై స్పష్ట మైన సమాచారం ఇవ్వకపోవడం వల్ల రైతులు అయోమయా నికి గురవుతున్నారు. రైతులకు సాయం చేయాల్సిన రైతు వేదికలు ఖాళీగా దర్శనమిస్తు న్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో రైతులు గంటల తరబడి యూరియా సెంటర్ల వద్ద ఎదురు చూసిన యాప్ సంబంధిత సహాయం అందడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.మరికొందరు రైతులు ముందుగానే బుక్ చేసుకున్న సర్వర్ మోరాయించడంతో యూరియా తీసుకునే అవకాశం లేక పోతుంది నెట్వర్క్ సమస్యలు, సర్వర్ డౌన్ కావడం టెక్నికల్ లోపాలు తరచూ ఎదురవుతున్నాయని రైతులు చెప్తున్నారు. యాప్ ద్వారా పారదర్శకత తీసుకురావాలన్న ప్రభుత్వ ఉద్దేశం మంచిదే అయినా అమలు లోపాలు అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు.కనీసం ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి గ్రామంలో అవగాహన కార్యక్ర మాలను నిర్వహించి రైతు వేదికలను పనిచేసేలా చేయాలని రైతులు కోరుతున్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**రాజాపేట ఫిబ్రవరి 19 ప్రభాతవా**

ర్తాజాపేట మండలంలోని చల్లూరు గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెడిసిటీ హాస్పిటల్, ఘనపూర్, మేడ్చల్ ఆధ్వర్యంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు,గొంతు,వరి బీజము,బీజకుట్టు,గడ్డలు,కనథులు,థైరాయిడ్ గడ్డలు,గర్భసంచికి సంబంధించిన సమస్యలు,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు,చర్మ సమస్యలు,మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పులు, ఊపిరితిత్తుల,గుండె సంబంధిత వ్యాధులు,నరాల సంబంధిత వ్యాధులు,మూత్రపిండాలసమస్యలు,ఏమైనా యాక్సిడెంట్లో వేసిన రాడ్లు, అన్ని రకాల అవసరమైన ఆపరేషన్స్ కోసం రిఫర్ చేశారు. గ్రామ సర్పంచ్ భీమగాని రూప బాల్ నరసయ్య గౌడ్,ఉపసర్పంచ్ బొంత సుధాకర్, వార్డు సభ్యులు, ఆస్పత్రి వైద్యులు సుధాకర్, శేఖర్,రాకేష్ పాల్గొన్నారు.

# డాక్టర్ చింతల రవి సుప్రియ దంపతులకు సత్కారం

**రాజాపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

రాజాపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ చింతల రవి సుప్రియ దంపతులు శ్రీ రామకృష్ణ సాయి మందిరం కు అభిషేక పాత్ర బహూకరించడం తో ఆలయ పక్షాన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ రవి సుప్రియ దంపతులకు పేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేసి శ్రీ స్వామి వారి శేష వస్త్రాన్ని అందజేశారు. కుమారుడు చింతల అమృత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు రవి సుప్రియ దంపతులకు కృతజ్ఞతలు చెప్పారు.

# రాజపేటలో క్యాలెండర్ ఆవిష్కరణ



**రాజాపేట ఫిబ్రవరి 19 ప్రభాతవా**

ర్తాజపేట మండల స్థాయిలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ క్యాలెండర్, డైరీ ని గురువారం భోజన విరామ సమయంలో రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోమండల విద్యాశాఖ అధికారి చందా రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగినది. ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షుడు దుడుకు జానయ్య మాట్లాడుతూ వెంటనే పిఆర్సి ని ప్రకటించి పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి పున్న సత్యానంద్, జిల్లా ఉపాధ్యక్షుడు పలుగుల రాజు, పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట కొత్త పాలకవర్గానికి సమస్యలతో స్వాగతం

**యాదగిరిగుట్ట, మార్చి 19, ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట కొత్త పురపాలక మండలి కి అనేక సమస్యలతో





స్వాగతం పలుకుతుంది. మిత్రపక్షమైన సీపీఐ 186 సమస్యలు పరిష్కారం చేయాలని గతంలోనే విన్నపాలు చేస్తూ, ఎన్నికల ఫలితాల తర్వాత స్వయంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముందే సిపిఐ రాష్ట్ర నాయకులు గోదా శ్రీరాములు పరిష్కారం చేయాలని కోరారు. యాదగిరిగుట్టకు అదనంగా నిత్యం వేలాదిమంది భక్తులు రావడం బసజేయడంతో సమస్యలు అధికంగానే ఉంటాయి. యాదగిరిగుట్ట ప్రజలతోపాటు భక్తుల సమస్యలను కూడా పరిష్కరించాల్సిన బాధ్యత పురపాలక సంఘంపై ఉంటుంది. ముఖ్యంగా పారిశుద్ధం డ్రైనేజీ తాగునీరు వీధి దీపాల సమస్య తీవ్రంగానే ఉంది. అందుకు నూతన పాలకవర్గం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. అంతేకాకుండా పట్టణంలోని ఎమ్మార్సీ భవనం ప్రాథమిక పాఠశాల ఆవరణ అస్తవ్యస్తంగా మారిపోయింది. ప్రహరీ గోడ నిర్మాణం గేటు ఏర్పాటు చేస్తామని గతంలో నిధులు మంజూరు చేసే పనులు మొదలు పెట్టగానే కొన్ని కారణాలవల్ల నిర్మాణాలు ఆగిపోయాయి. దీంతో దేవాలయం లాంటి పాఠశాల ఎంఆర్సి భవన ఆవరణ మందుబాబులకు అడ్డగాను పందులకు నెలవుగా మారిపోయింది. దీంతోపాటు పలు అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రతిరోజూ ఇబ్బందులు పడుతూ పాఠశాలకు వస్తున్నారు. అధికార పార్టీకి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు పూర్తి అనుకూలంగా ఉన్న కొత్త పాలకవర్గం ఈ సమస్య నుండే పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని పలువురు కోరుతున్నారు.




# అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు

**రాజాపేట ప్రభాతవా**

రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా బుధవారం రాత్రి పట్టుకున్న ఎస్సై వై లింగారెడ్డి కేసు నమోదు చేశారు. ఎన్ కె ఫంక్షన్ హాల్ దగ్గర పుట్టగూడెం గ్రామం చెందిన భూక్యా నితిన్ ధీరావత్ సంగుల నుండి 2 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

# యూరియా తిప్పలు తీర్చాలి.



**రాజాపేట ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

రైతులకు యూరియా తిప్పలు తీర్చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం కోరారు. రాజపేటలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో యూరియా సమస్యలపై రాజాపేట వ్యవసాయ అధికారిని పద్మజ కు రైతుల పక్షాన గురువారం వినతి పత్రం అందజేశారు. సందర్భంగా చిగుళ్ల లింగం మాట్లాడుతూ రైతులకు యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేయడం వలన ఒక్క నిమిషములనే మొత్తం బుకింగ్ అయిపోతుందని, ఎక్కువ భూమి ఉన్న వాళ్ళు భూస్వాములకు భూమి సాగు చేయకుండానే ఎక్కువ యూరియా బుక్ చేసుకుంటున్నారని, దీనివలన సన్న కారు రైతులు యూరియా బుకింగ్ అవడం లేదన్నారు. రైతులకు కనీసం ఫోన్ కూడా సరిగ్గా లేదనీ, యాప్ లో ఎలా బుక్ చేసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యూరియా బుకింగ్ యాప్ ను తొలగించి సకాలంలో రైతు వేదికల ద్వారా గ్రామ గ్రామానికి వాలంటీర్ల ద్వారా భూమి పాసుబుక్, ఆధార్ కార్డు ద్వారా యూరియాను రైతులకు యధావిధిగా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులను ఇబ్బంది పెడితే మరో ఉద్యమం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిలింగ్ సభ్యులు మూలపోచయ, గణేష్ ,రాములు, మల్లేశం అన్ని గ్రామాల నుండి రైతులు పాల్గొన్నారు.

# రాజాపేట లో ఫిజికల్ టాలెంట్ టెస్ట్

**రాజాపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

రాజాపేట మండల స్థాయిలో ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ గురువారం రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి చందా రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఇలాంటి టాలెంట్ టెస్ట్ నిర్వహణ వలన విద్యార్థులలో పోటీ తత్వం పెరుగుతుందని,దేశ భవిష్యత్తు మొత్తం సైన్స్ పై ఆధారపడి ఉన్నదన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ మొదటి స్థానంలో నిలిచిన చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన జి. వివేక్ కళ్యాణ్ , రెండవ స్థానంలో నిలిచిన రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చిగుళ్ల సాయినిత, మూడవ స్థానంలో నిలిచిన దూది వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన జి. ప్రణీతకు మండల విద్యాశాఖ అధికారి చందా రమేష్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు దుడుకు జానయ్య, ఇప్ప సంజీవులు, పలుగుల రాజు, నవీన్, నరసింహ చారి, సత్యానంద్, మాధవి, రాంప్రసాద్, బాలకృష్ణ, యాదయ్య, మధుసూదన్లు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**తుంగతుర్తి. ఫిబ్రవరి 19. ప్రభాతవార్త**

రైతు సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కోసం ఎంతో కృషి చేస్తున్నారనిఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో సబ్సిడీపై యంత్రాలను పంపిణీ చేసి మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు సబ్సిడీపై యంత్రాలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అనేకసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతుబంధు రైతు బీమా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ లాంటి పథకాలు రైతుల కోసం ప్రవేశ పెట్టి నా ఘనత ఒక రేవంత్ రెడ్డి కే దక్కిందని అన్నారు రైతులను రాజు చేయడమే తన ధ్యేయమని అన్నారు గతంలో కూడా రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించడం జరిగింది అన్నారు. రైతులకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని అన్నారు. డివిజన్ లో 6 మండలాల సంబంధించి



అర్హులైన 124 మంది లబ్ధిదారులకు యాంత్రీకరణ పరికరాలను పంపిణీ చేశారు .కార్యక్రమంలో ఏ డి ఏ రమేష్ బాబు, ఎంపీడీవో శేషు కుమార్ ,డిప్యూటీ తహసిల్దార్ కంఠమయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి , పి ఎస్ సి ఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు ,మా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ,సర్పంచ్ మల్లెపాక సాయి బాబా ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు అనిషా ,కృష్ణ కాంత్ ,గణేష్ ,ఏఈవోలు సర్పంచులు ,ఆయన మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 21న జరిగే రెడ్ బుక్ డే ని జయప్రదం చేయండి

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 19,. ప్రభాతవార్త**

ఫిబ్రవరి 21న రెడ్ బుక్ డే సందర్భంగా "బరితెగించిన అమెరికా సామ్రాజ్యవాదం " అనే అంశంపై జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలు అధ్యయనం చేసి ఈ అంశంపై చర్చించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న రెడ్ బుక్ డేను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం వివిధ అంశాలపై అధ్యాయం చేసి ప్రస్తుత పరిస్థితులలో దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలపై రెడ్ బుక్ డే సందర్భంగా ఈ అంశాలను అధ్యయనం చేసి ఈ విషయాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 21న మధ్యాహ్నం 3 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో అమెరికా సామ్రాజ్యవాదం పై చర్చిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి



అబ్బాస్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పాల్గొన్నారు.

## వరి పంటలపై రైతులకు అవగాహన

**మోతె, ఫిబ్రవరి 19 ప్రభాత వార్త..**



మండల పరిధిలోని అన్నారిగూడెం గ్రామంలో క్రిస్టల్ పెస్టిసైడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో వరి పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంటలో కనిపించే పురుగులు, తెగుళ్ల, వాటి నివారణ చర్యలపై సమగ్రంగా వివరించారు.పంట దిగుబడి పెంచాలంటే సరైన దశలో సరైన మందులను వినియోగించాల్సిన అవసరం ఉందని సంస్థ ప్రతినిధులు సూచించారు. అజొ్ట్రిక్స్, మెంటర్, కొల్లార్ వంటి పురుగు మందుల వినియోగ విధానం, మోతాదు, పిచికారీ సమయం పై వివరాలు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జడ్ యం యం రామకృష్ణుడు, యం డి యం శివ, టీ యం రాఘవేంద్ర రెడ్డి, సి డి గోపి పాల్గొని రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.

## రామన్నగూడెంలో విద్యుత్ ప్రజాబాట నిర్వహన

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 19 (ప్రభాత వార్త)**



విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమం ద్వారా గ్రామంలోని విద్యుత్ సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. గురువారం రామన్నగూడెం గ్రామంలో విద్యుత్ అధికారులతో కలిసి పర్యటించి సమస్యలను గుర్తించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ వాసా శ్రీకాంత్, ఉపసర్పంచ్ రవిందర్, లైనమెన్లు శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకటరెడ్డి, గౌతమ్, నాగార్జున, హబీబ్,నాయకులు పొట్టెపాక సైదులు, రేఖల సైదులు, కర్నాటి మురళి, వార్డు సభ్యులు మర్రి లతీఫ్, గంట రవి, తవిటి సైదులు, శారద నాగరాజు, ముధావత్ తనేష్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సహజ ప్రసవానికి ప్రోత్సాహం



**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 19 (ప్రభాత వార్త)**

:పత్రిక ప్రకటనలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అర్వపల్లి ఆధ్వర్యంలో 35 మందికి సామూహిక సీమంతం కార్యక్రమం నిర్వహించారని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాజుల చంద్రశేఖర్ తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలో సహజ కాన్పుకు అవసరమైన అన్ని వసతులు కల్పించామని, సహజ కాన్పు వల్ల ఆర్థిక, శారీరక, మానసికంగా అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ల వల్ల ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకుని సహజ ప్రసవాన్ని ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రసిద్ధ, డాక్టర్ నాజియా, డాక్టర్ భూక్యా నగేష్ నాయక్, ప్రోగ్రాం అధికారి ఉమా, డెమో సంజీవరెడ్డి, ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, సిడిపిఓ మంగ, సర్పంచులు చిల్లంచర్ల విద్యాసాగర్, బింగి కృష్ణమూర్తి, లూనావత్ కృష్ణ నాయక్, సూపర్వైజర్లు లలిత, అనిత, నర్సింగ్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, గర్భిణీలు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరుకాని వ్యక్తికి జైలు శిక్ష.

**తిరుమలగిరి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.**

గత కొంత కాలంగా తుంగతుర్తి కోర్టులో ఉన్న కేసులో కోర్ట్ కు హాజరు కానీ వ్యక్తి భైరబోయిన రాము 45 సం లు గ్రామం తొర్రర్ కు చెందిన వ్యక్తి మీద తుంగతుర్తి కోర్ట్ జడ్జి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినారు, అట్టి వ్యక్తిని గురువారం నాడు పట్టుకొని కోర్టు లో హాజరు పరిచ్చగా తుంగతుర్తి జడ్జి సూర్యాపేట సబ్ జైలు కు పంపించారు ఆయన ఆదేశాల మీదకు తిరుమలగిరి యస్. ఐ గుత్త వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కానిస్టేబుల్ సహకారంతో సూర్యాపేట జిల్లా కోర్టుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.




## చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను సాధించాలి

**తిరుమలగిరి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.**



చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను సాధించాలని ఆరె సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మాసంపల్లి మోహన్, మాజీ అధ్యక్షులు బన్వరి నర్సయ్య అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతిని పురస్కరించుకొని తిరుమలగిరిలో బుధవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ ఒక గొప్ప యోధుడు, హిందూ పరిరక్షకుడు, మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి మరాఠా సామ్రాజ్యం స్థాపించాడని తెలిపారు. ఆయన పరిపాలన నైపుణ్యం, పరమత సహనం, మహిళల పట్ల గౌరవం అందరికీ స్ఫూర్తిదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు చిన్నూరి వెంకటేశ్వర్లు, బాష్పాల మధు, దునుకునాల నరసింహ స్వామి, నాగులగాని లక్ష్మయ్య, భూతాల రాంబాబు, చిన్న మైసరావు, మల్లయ్య, భాషి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు

**తిరుమలగిరి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.**

శత్రువులను ఎదురించి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన ధీశాలి ఛత్రపతి శివాజీ మహారాజ్. ధైర్యానికి, దేశభక్తికి, సుపరిపాలనకు మారుపేరుగా నిలిచారు అని అన్నారు. తన మతాన్ని కాపాడుకుంటూ పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన వ్యక్తి ఛత్రపతి శివాజీ. అని అన్నారు నవతరానికి స్ఫూర్తిగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తు గురువారం నాడు తాటిపాముల గ్రామం లో ఆయన చిత్రపటానికి పూలమాలలు తీసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం చత్రపతి శివాజీ యువసేన యూత్ సభ్యులను చాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆరోగ్యానికి భరోసాగా సిఎం



**.తిరుమలగిరి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి చెంది బందెల ప్రమీలలకు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ 3 లక్షల రూపాయలు ఎల్ ఓ సి గ్రామనికి చెందిన కోల రమేష్ గౌడ్ చేతుల మీదగా అందజేసారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తాటిపాముల గ్రామంలో పార్టీలతో సంబంధం లేకుండా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెలు నేతృత్వంలో ఏ ఆపద ఉన్న పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పెరుమాండ్ల పురుషోత్తం,రాంపల్లి నవీన్ బందెల శ్రీకాంత్ ,పెరుమాండ్ల దినకర్, పెరుమాండ్ల నరేష్ ,పలుగురు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# బ్యాంకు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 19 ప్రభాత వార్త.**

గ్రామీణ బ్యాంకు అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని దండు మల్కాపూర్ బ్రాంచ్ మేనేజర్ హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. ఎంవీ రూరల్ ఫోల్క్ ఆర్ట్ ఆర్గనైజేషన్ సంస్థ ద్వారా ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాలలో భాగంగా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం బ్యాంక్ దండు మల్కాపూర్ బ్రాంచి కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాటల ద్వారా, మాటల ద్వారా, మ్యాజిక్ షో ద్వారా గ్రామస్తులకు అర్థమయ్యే రీతిలో సైబర్ మోసాలపై, అటల్ పెన్షన్, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన జీవనజ్యోతి భీమా యోజన పథకం, ఖాతాల ఈకేవైసీ వివరాల గురించి ఖాతాదారులకు అవగాహన కల్పించారు. బ్యాంక్ మేనేజర్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఖాతాదారుల సంక్షేమం కోసం బ్యాంక్ ఆధ్వర్యంలో అనేక పథకాలను అమలు చేయడం జరుగుతుందని, అన్ని



రకాల రుణాలను ఇవ్వడం జరుగుతుందని, ఖాతాదారులు బ్యాంకు అమలు చేస్తున్న పథకాలను ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఖాతాదారులు తీసుకున్న రుణాలు సకాలంలో చదివించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, కళాకారులు పాల్గొన్నారు.

## స్వామి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరంలోటు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 19 ప్రభాత వార్త.**

రాములు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ మోగుదాల పావని మామ మొగుదాల స్వామి గౌడ్(60) గురువారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గోపాల్ రెడ్డి మృతుడి నివాసానికి చేరుకొని ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుమారుడు మోగుదాల రమేష్ గౌడ్ ను మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ను పరామర్శించి ఓదార్చారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో ఆయన పాల్గొన్నారు. అదే విదంగా స్వామి గౌడ్ మృతి



పట్ల పట్టణానికి చెందిన ప్రముఖులు మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ తో పాటు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు.

## హిందూ కళాశాలలో ఘనంగా చత్రపతి జయంతి వేడుకలు

**రామన్నపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి ఉత్సవాలను గురువారం మండల కేంద్రంలోని శ్రీ హిందూ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల కళాస్పాండెంట్ డాక్టర్ పనకంటి భాస్కరరావు చత్రపతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ పరిరక్షణలో చత్రపతి శివాజీ పాత్ర అమోఘమైనదని కొనియాడారు. చత్రపతి శివాజీ జీవిత కాలంలో మొఘల్ సామ్రాజ్యం, గోల్కొండ సుల్తానేటు బీజాపూర్ సుల్తానేటు, అలాగే యూరోపియన్ వలస శక్తులతో పోరాడి విజయం సాధించాడని ఈ



సందర్భంగా గుర్తు చేశారు. శివాజీ చక్కటి నిర్మాణాత్మక పరిపాలన సంస్థల తో ప్రగతిశీల పౌరపాలనను కొనసాగించారని, ఆయన ప్రాచీన హిందూ రాజకీయ సాంప్రదాయాలను న్యాయస్థాన సమావేశాలను పునరుద్ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బండారు శ్రీదేవి, సతీష్ కుమార్, వెంకటరమణారెడ్డి లింగస్వామి, సునీల్ ,కళ్యాణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఈ ఏడాదిలోపే ఎయిమ్స్ పనులు పూర్తి కావాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రి సేవలు 2026 నాటికి సంపూర్ణంగా ప్రజలకు అందుబాటులోకి రావాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఎయిమ్స్ ప్రాంగణంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి భవన నిర్మాణాల్లో జరుగుతున్న జాప్యంపై ఎంపీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే భవన నిర్మాణాలు రెండు ఏళ్లు ఆలస్యమయ్యాయని, ఇంకా ఎంతకాలం సాగదీస్తారని కాంట్రాక్టర్లను, కన్సల్టెంట్లను ఎంపీ నిలదీశారు. నిర్ణీత క్యాలెండర్ ప్రకారం పనులు పూర్తి చేసి అప్పగించాలని స్పష్టం చేశారు. నిర్మాణ వేగాన్ని పెంచేందుకు అదనపు సిబ్బందిని నియమించాలని, రాత్రింబవళ్లు పనులు చేసి గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వైద్య సేవలు విస్తరించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం ఉన్న రెండు దయాలసిస్ మిషన్లు సరిపోవని, తక్షణమే మరో 25



కొత్త దయాలసిస్ మిషన్లను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆస్పత్రికి అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక వసతులపై సమగ్ర రిపోర్టు అందజేయాలని అధికారులను కోరారు. ఎయిమ్స్ ఉద్యోగ నియామకాలపై ఎంపీ చామల కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగ నియామకాల్లో 25 శాతం కోటాను ఖచ్చితంగా స్థానికులకే కేటాయించాలి అని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు రాజీ పడేది లేదని స్పష్టం చేశారు.

## చౌటుప్పల్ వార్త



## ఎకరానికి రూ.25 లక్షల నష్టపరిహారానికి ఒప్పందం

**మోతె, ఫిబ్రవరి 19 ప్రభాత వార్త...**



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం పాలేరు లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి భూములు కోల్పోతున్న రైతులతో నెగోషియేషన్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మండలంలోని విభలాపురం గ్రామానికి చెందిన రైతులతో విస్తృతంగా చర్చలు జరిపి, వారి అభిప్రాయాలు, ఆందోళనలు తెలుసుకున్నారు. భూముల విలువ, పంటల నష్టం, భవిష్యత్తు జీవనోపాధిపై రైతులు తమ అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చర్చల అనంతరం అందరి ఆమోదంతో ఎకరానికి రూ. 25 లక్షల నష్టపరిహారం చెల్లించేందుకు ఒప్పందం కుదిరిందని అధికారులు తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ రావు, తహసిల్దార్ వెంకన్న, డీటీ పుష్పతో పాటు విభలాపురం గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## పురపాలిక కొత్త చైర్మన్ ను సన్మానించిన మాజీ చైర్పర్సన్



**మోత్కూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

మోత్కూరు పురపాలిక నూతన చైర్పర్సన్గా ఎన్నికైన గడ్డం స్వప్న సోమ నరసయ్య ను మాజీ చైర్పర్సన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహారెడ్డి గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా నూతన చైర్పర్సన్ దంపతులను మాజీ చైర్పర్సన్ తమ స్వగృహానికి ఆహ్వానించి, శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన మాజీ చైర్పర్సన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహారెడ్డి, మోత్కూరు పట్టణ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని అన్నారు. పట్టణ సమస్యల పరిష్కారానికి, ప్రజల సంక్షేమానికి కలిసి పనిచేయడానికి తమదైన రీతిలో సహకరిస్తామని తెలిపారు.

## హై-రిస్క్ గర్భిణీలపై ప్రత్యేక శ్రస్ధాధారణ ప్రసవాలు పెంచడమే లక్ష్యం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ , జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర సంచాలకుల ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలకు హై-రిస్క్ గర్భిణీల గుర్తింపు, పర్యవేక్షణ , నిర్వహణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన అర్మాన్ శిక్షణ బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ ప్రసవాలు పెరిగేలా ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణిని గర్భధారణ మొదటి నెల నుంచే నమోదు చేసి, ఆమె ఆరోగ్య పరిస్థితిని క్రమం తప్పకుండా పరిశీలించాలని తెలిపారు. ప్రమాద సూచనలు ఉన్న గర్భిణీలను ముందుగానే గుర్తించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమయానికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో కొన్నిచోట్ల ఆరోగ్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రులకు రాకుండా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితులు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిసార్లు అవసరం లేకపోయినా భయపెట్టి శస్త్రచికిత్సలు చేస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రమాద సూచనలు ఉన్న కేసులను ముందుగానే గుర్తించడం ద్వారా తగిన సమయంలో చికిత్స అందించవచ్చని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో వెంటనే ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించే విధానంపై కూడా అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన వైద్య నిపుణులు డాక్టర్ భవాని, డాక్టర్ రోహిణి ప్రమాద సూచనలు ఉన్న గర్భిణీల గుర్తింపు, సంరక్షణ మరియు వైద్య విధానాలపై సవివరంగా శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు ఆరోగ్య కార్యక్రమ అధికారి డాక్టర్ యశోద, సమగ్ర ఆరోగ్య కార్యక్రమ అధికారి డాక్టర్ రామకృష్ణ, అసంవ్యాధి నియంత్రణ కార్యక్రమ అధికారి డాక్టర్ వీణ, క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమ అధికారి డాక్టర్ వంశీకృష్ణతో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. గర్భిణీల ఆరోగ్య సంరక్షణలో గ్రామీణ ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పిలుపునిచ్చారు.



## సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తా

**చింతలపాలెం ( ప్రభాత వార్త ) ఫిబ్రవరి 19:**



వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కరానికి అహర్నిశలు కృషి చేస్తా అని వార్డు మెంబర్ చింతిరాల సురేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సి కాలానిలో తన వార్డు పరిధిలో ఎన్నో రోజులుగా పేరుకు పోయిన చెత్తను, తన స్వంత ఖర్చులతో జేసిబి సహాయంతో శుభ్రం చేయించారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాద్యత అని, తనని గెలిపించిన వార్డు ప్రజల సమస్యలను తీర్చడంలో ఎల్లప్పుడు ముందు ఉంటానని, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ పని చేపట్టినాని తెలిపారు. దీనితో ఆ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## న్యాయవాదుల రక్షణకు చట్టాలు చేయాలి

**హుజూర్ నగర్ క్రైమ్ ,ఫిబ్రవరి 19 , ప్రభాతవార్త :**



నిత్యం ఏదో ఓ ప్రాంతంలో లాయర్ల పై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించక పోవడం దారుణమని హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ సభ్యులు అన్నారు . నల్లగొండ బార్ అసోసియేషన్ సభ్యుడు న్యాయవాది నరేష్ కుటుంబ సభ్యులపై కొందరు దుండగులు దాడి చేసి అతని కుటుంబ సభ్యులను కొట్టి గాయపరచటాన్ని నిరసిస్తూ హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో న్యాయవాదులపై భౌతిక దాడులకు, హత్యలకు పాల్పడటం పరిపాటి అయిందని అటువంటి చర్యలు న్యాయ వ్యవస్థకే గొడ్డలి పెట్టు అన్నారు. న్యాయవాదులపై వరస దాడులు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం ఎంత మాత్రం స్పందించకపోవడం దారుణ మన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు తమ హక్కుల సాధన కొరకు ఉద్యమిస్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, ఎంఎస్ రాఘవరావు, ఉప్పల గోపాలకృష్ణమూర్తి, జక్కుల వీరయ్య, కమతం నాగార్జున, ఒట్టికూటి అంజయ్య, కొట్టు సురేష్, సాముల సురేందర్ రెడ్డి, పాలేటి శ్రీనివాసరావు, పిడమర్తి చంద్రయ్య, చక్రాల వెంకటేశ్వర్లు, ఆసోజు రామారావు, సైదా హుస్సేన్, సాయిరాం గౌడ్, శ్రీను నాయక్, చనగాని మహేష్, దాసరి మోహన్, శివ కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు తమ విధుల బహిష్కరణ కార్యక్రమానికి సహకరించవలసినదిగా కోరుతూ న్యాయమూర్తులు మారుతీ ప్రసాద్, ఆయేషా సరీన్ లకు బార్ అసోసియేషన్ తీర్మాన ప్రతులను న్యాయవాదులు అందించారు.

## పదవీ బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ కొణతం

**నేరేడుచర్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన కొణతం చిన్న వెంకటరెడ్డి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు, వేద పండితులు మొలుగు శ్రీనివాస చార్యులు వేదమంత్రాలు పఠించగ అధికారులు, కౌన్సిలర్ల తో చైర్మన్ స్థానంలో కూర్చొని పదవి బాధ్యతలు స్వీకరించారు, చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు యారవ లక్ష్మి, కొణతం మంజుల, నన్ను పంగ శ్రీనివాస్, తాళ్ల లావణ్య, ఇంజమూరు శ్రీకాంత్, అబ్దుల్ కలీం మహమ్మద్, బొలిశెట్టి లక్ష్మయ్యలను మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, ఏ ఈ స్వాతి మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శాలువాలు కప్పి పూలమాలలతో బొకేలతో ఘనంగా సన్మానించారు



# శ్రీస్వయంభూ శివలింగమునకు వైభవంగా పుష్పార్చన

**మేళ్ళచెర్వు ,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి కళ్యాణ మహోత్సవముల బ్రహ్మోత్సవముల తిరునాళ్ళ జాతర కార్య క్రమములో భాగంగా గురువారం శ్రీస్వయంభూ శివలింగము నకు అనేక రకాల పూలతో పుష్పాభిషేకములు, భిల్వార్చ నలు, అమ్మవారికి కుంకుమార్చనలు, హారతులు, గుడి సేవలు, దైవనామస్మరణా భజనలు, అనేక ప్రత్యేక పూజలు, వైభవంగా జరిగాయి. ఎద్దుల పందెములు, ఎద్దుల బలప్రదర్శనలు, కబడ్డీపోటీలు, భజన కోలాటముల పోటీలు, సాంఘీక, పౌరాణిక డ్రామాలు, నాటకములు, ఏకపాత్రలు, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా కొనసాగు తున్నాయి. నేడు ఆలయప్రాంగణములో కొన్ని హుండీలు లెక్కించగా 4 లక్షల 47వేల రూపాయలు కానుకలు వచ్చాయి. అన్ని హుండీలను మంగళవారం రోజున లెక్కవేసే అవకాశం ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ పెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, యస్ ఐ పరమేశ్, ప్రముఖ సినీదర్శకుడు బోయపాటి శ్రీను, ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పోరేషన్ చైర్మన్ నాదేండ్ల బ్రహ్మంచౌదరి, సంగీత దర్శకుడు రఘు కుంచె, సినీగేయరచయిత త్రిపురనేని కళ్యాణ చక్రవర్తి, రాష్ట్రస్థాయి పారిశ్రామికవేత్తలు పోశం నర్సిరెడ్డి, వీరారెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్ శర్మ, సాయిమహేశ్ శర్మ, ధర్మకర్తలు వరగాని నాగరాజు, బీసం రామనైదులు, కందుల రాజారావు, ముద్నె శ్రీనివాసరెడ్డి, బారెడ్డి వెంకటరెడ్డి, ముడెం అంజిరెడ్డి, బుస్సా రామారావు, వేముల వెంకట నారాయణ, సంగెపు రామక్రిష్ణ, బేతా రవీంధర్రెడ్డి, చిన్నపంగు దేవమణి, మక్కా యలమంద, బాణోతు లక్ష్మా, కూన్ రెడ్డి కొండారెడ్డి, లంకెల నరసింహారెడ్డితో పాటు జాతర కమిటీల సభ్యులు, అధికారులు, ప్రజాప్రతి నిధులు, గ్రామపెద్దలు, వివిధ సేవా సంఘాల సభ్యులు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమా లలో సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ వెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, యస్.ఐ. పరమేశ్, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువరనశర్మ, శివధనుం జయశర్మ, భానుకిరణ్ శర్మ, సాయిమహేశ్ శర్మ, ధర్మకర్తలు వరగాని నాగరాజు, బీసం రామసైదులు, కందుల రాజారావు, ముడెం శ్రీనివాసరెడ్డి, బారెడ్డి వెంకటరెడ్డి, ముడిం అంజిరెడ్డి, బుస్సా రామారావు, వేముల వెంకట నారాయణ, సంగెపు రామక్రిష్ణ, బేతా రవీంధర్రెడ్డి, చిన్నపంగు దేవమణి, మక్కా యలమంద, బాణోతు లక్ష్మా, కూర్రెడ్డి కొండారెడ్డి, లంకెల నరసింహారెడ్డితోపాటు జాతర కమిటీల సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, వివిధ సేవాసంఘాలసభ్యులు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ధైర్య సాహసాలకు నిలువెత్తు నిదర్శనం ఛత్రపతి శివాజీ

**శివాజీ మహారాజ్ యువజన సంఘం**

పాలకీడు ఫిబ్రవరి 19, ప్రభాతవార్త శివాజీ మహారాజ్ యువజన సంఘం నేతృత్వంలో పాలకీడు మండల కేంద్రం లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ యువజన నాయకులు మాట్లాడుతూ, ఫిబ్రవరి, 19, 1630, సంవత్సరంలో, జన్మించిన ఆయన గెరిల్లా యుద్ధతంత్రంలో, మొఘల్ , బీజాపూర్, సుల్తానులు ఎదురించి 1674, లో రాయఘడ్ లో ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకున్నారు. స్త్రీల గౌరవం, మత సహనం, ధైర్య సాహసాలకు, ఆయన, నిలువెత్తు నిదర్శనం, హిందూ ధర్మ రక్షణ కోసం, స్వరాజ్య స్థాపన కోసం, శివాజీ మహారాజ్ చేసిన పోరాటం, ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. నేటి యువత శివాజీ మహారాజ్



ఆశయాలను అలవర్చుకుని దేశభక్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పాలకీడు సర్పంచ్ సుజాత, ఉప సర్పంచ్ లక్ష్మి సత్యం, బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ నరి నాయక్ యువజన నాయకులు, శ్రీను,హనుమంతరావు, సత్యం,సురేష్,రాజేష్, వీరయ్య, అన్వేష్, నవీన్, చంటి, సందీప్, సతీష్, వీరబాబు, కమల్, శిధర్, వేణు,తదితరులు పాలుగోన్నారు.

## మహారాజ్ జయంతి వేడుకలు.

**మఠంపల్లి. ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**



మఠంపల్లి మండల కేంద్రంలో సనాతన ధర్మ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిందూ హృదయ సామ్రాట్, హైందవి స్వరాజ్య స్ఫూర్తిదాయకుడు, గెరిల్లా యుద్ధ నిపుణుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని గ్రామంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మఠంపల్లి గ్రామ సర్పంచ్ ఎసుమళ్ళ వీరలక్ష్మీ, మఠంపల్లి ఎస్.ఐ పి. బాబు, గోరక్ష ప్రముఖ్, నందిగామకు చెందిన వందేమాతరం అశోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 13న నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలతో పాటు పోటీలో పాల్గొన్న 52 మందికి షీల్డ్ లను ముఖ్య అతిథులచే బహుమతులు అందజేశారు. కార్యక్రమం అనంతరం సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి, శివాజీ మహారాజ్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హిందువులు పాల్గొన్నారు

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు సన్మానం

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రా వులను తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ( టి పి టి ఏ ) ఆధ్వర్యంలో గురువారం పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అసో సియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టె నాగ రాజు యాదవ్ వారికి వినతి పత్రం అందించి మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం పణిగిరి రామ స్వామి గుట్ట వద్ద నిర్మించిన సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన ప్రైవేట్ ఉపాధ్యాయు లందరికీ కేటాయించాలని కోరా రు. సానుకూలంగా స్పందించిన చైర్మన్, వైస్ చైర్మన్‌లు దొంత గాని శ్రీనివాస్ గౌడ్, తన్నీరు మ ల్లికార్జున్ రావు లు మాట్లాడు తూ, ఆదర్శ సమాజ నిర్మాణం లో ప్రధాన పాత్ర పోషిస్తున్న ప్రైవేట్ టీచర్ల సేవలు గొప్పవని, అర్హులైన ప్రతి ఉపాధ్యాయుడికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ సొంత ఇండ్లు అందేలా చూస్తామని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ అధ్యక్షులు చికాకుల శ్రీనివాస చారి, పింగళి నర్సిరెడ్డి, పగిడి నాగేంద్రబాబు, విజయ్ కుమార్, లక్ష్మణ్ తదిత రులు పాల్గొన్నారు

# నేటి నుంచి ఆలయ తిరు వీధులలో స్వామివారి అలంకార సేవలు

ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త): యాదగిరిగుట్ట



నరసిం హ స్వామి దేవస్థానంలో జరు గుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాలు గురువారా నికి రెండవ రోజుకు చేరుకు న్నాయి. ఈ సందర్భంగా ఉద యం స్వామి అమ్మవార్లను ఆలయ అర్చకులు చదివే వేదమంత్రాలు,పంచసూక్తాలు, పంచోపనిషత్తులతో అభిషే కం గావించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్ప మాలికలతో శోభాయమానంగా అలంకా రం చేసి ప్రత్యేక పీఠంపై అధి ష్ఠింప చేశారు. అనంతరం స్వామివారికి గరుడ ఆళ్లవార్ల తో అందరు దేవతలకు ఆహ్వా నం పంపే ప్రక్రియనే ధ్వజారోహ ణం అంటారు అని ఆలయ అర్చకులు తెలిపారు.ధ్వజారోహణం ద్వారా దేవతలందరికి ఉత్స వాల ఆహ్వానం అందుతుందని పండితులు తెలిపారు. ఈ ధ్వజారోహనం లో స్వామి వారికి ప్రీతిపాత్రమైన గరుడ ముద్దలను తీర వేస్తారు. ఈ క్రమంలో ఈ గరుడ ముద్ద లను స్వామివారి నైవేద్యంగా స్వీకరిస్తే సంతానం కలుగు తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. భేరి పూజ : స్వామి అమ్మ వార్ల ఉత్స వాలలో భాగంగా సాయంత్రం వేరిపూజను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో భాగంగా ఆలయ వాద్యపరిక రాలకు ప్రత్యేక పూజలు చేసి దేవతలను ఆహ్వానించే సంప్ర దాయాన్ని కొనసాగించారు. మంగళ వాయిద్యాల నాదం తో ఆలయ ప్రాంగణం ఆధ్యా త్మిక ఉత్సా హంతో కళకళ లాడింది. దేవత ఆహ్వానం: స్వామివారి ఉత్స వాలలో భాగంగా ముక్కోటి దేవతలకు ఆహ్వానం పంపించే ప్రక్రియ దేవతాహ్వానం. బేరీతాడ నం తర్వాత నిర్వహించిన దేవతా



ఆహ్వానం కార్యక్ర మంలో దేవలోకంలోని దేవతలు, ఋషులు, దిక్పాల కులు ఉత్స వాలకు విచ్చేయా లని వేదమంత్రాల ద్వారా ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా ఆలయంలోని యాగ శాలలో ప్రత్యేక పూజలు నిర్వ హించగా, భక్తులు కార్య క్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు. రోజు ప్రధాన కార్యక్రమంగా హవనం నిర్వహించారు. హోమకుండాల్లో నెయ్యి, నవ రత్నాలు, పవిత్ర ద్రవ్యాలతో ఆహుతులు సమర్పించి దేశం, రాష్ట్రం, ప్రజలసుఖశాంతులు, సస్యశ్యామలం కోసం ప్రార్థన లు చేశారు. యజ్ఞాగ్నిలో సమ ర్పించిన ఆహుతుల సువా సనలు ఆలయ పరిసరాలను ఆవరించాయి.రెండో రోజు ఉత్స వాలను తిలకించేందుకు తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. భక్తుల రద్దీ దృష్ట్యా దేవస్థానం అధికారులు ప్రత్యే క దర్శన ఏర్పాట్లు, తాగు నీరు, అన్నప్రసాద వసతి, భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. బ్రహ్మోత్స వాలు కొనసాగుతున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో జరిగే వాహనసేవలు, ప్రత్యేక పూజలు, సాంస్క ృతిక కార్యక్రమాలు భక్తులకు మరింత ఆధ్యాత్మికానందాన్ని కలిగించనున్నాయని అధికా రులు తెలిపారు. వీరంతా 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు వారం రోజులపాటు స్వామివారి మూలమంత్రం అమ్మవారి మూలమంత్రం పురాణాలు భాగవతం రామాయణం మహాభారతం ఇతిహాసాలు విష్ణు సహస్రనామ స్తోత్రం ప్రబంధ సేవా కాలం వంటి కావ్యాలను జపము పారాయణము చేయడానికి వీరిని ఉదయం నుండి రాత్రి వరకు వినియోగ పడేవిధంగా ఏర్పాటు చేయనున్నట్టు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.

# అంగరంగ వైభవంగా వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

బీబీనగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



:మండల పరిధిలోని రహీంఖాన్ గూడలోని శ్రీ పద్మావతి, అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్స వాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామి కల్యాణోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో చూడ చక్కగా అలంకరించిన ముత్యాల పందిరిలో వేద పండితులు శ్రీనివాస శర్మ, అరుణ్ శర్మ మంత్రోచ్చారణాల తో శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ తంతు జరిపారు. అనంతరం దేవతా మూర్తులను రథం పై ప్రతిష్టించి డప్పు వాయిద్యాల నడుమ గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ పంజాల విజయ్ కుమార్ గౌడ్, సర్పంచ్ నవ్వ శ్రుతి అరవింద్, ధర్మ కర్త అంది రాజేందర్, ఉప సర్పంచ్ మంచాల ప్రభాకర్, మాజీ సర్పంచులు రవికుమార్, సత్యనారాయణ, శ్యామల సత్తిరెడ్డి, యాదగిరి , ఉత్స వ కమిటీ సభ్యులు రాంరెడ్డి, వెంకటేష్, సత్యనారాయణ, సత్తి రెడ్డి, నరహరి, బాలరాజ్, కుమార్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు సంకల్ప యాత్ర

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి, బాలల హక్కుల పరిరక్షణకు దిశానిర్దేశం చేసే ముఖ్య కార్యక్రమంగా"బాల్య వివాహ ముక్త భారత్ ప్రచార రథం"ను గురువారం ఘనంగా ప్రారంభించారు. స్వచ్ఛంద సంస్థ స్కోప్ మరియు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యం, విద్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసం మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి, ప్రజలు చట్టాలపై అవగాహన పెంపొందించుకుని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాలికలకు సురక్షి త బాల్యం, మంచి విద్య, ఆరోగ్యకరమైన జీవితం అందించేందుకు సమాజం మొత్తం కలిసి పనిచేయాలని సూచించారు.ప్రచార రథం ద్వారా జిల్లాలోని గ్రామాలు, మండలాలు, పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బాల్య వివాహాల నిషేధానికి సంబంధించిన చట్టాలు, బాలల రక్షణకు సంబంధించిన నిబంధనలు, అత్యవసర పరిస్థితుల్లో సహాయం పొందేందుకు అందుబాటులో ఉన్న ఉచిత బాలల సహాయ సేవల వివరాలు ప్రజలకు తెలియజేయనున్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలికల విద్య ప్రాముఖ్యత, బాలల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించనున్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు, బాలరక్ష భవన్ సమన్వయకర్త అనంతలక్ష్మి ్మ, స్కోప్ సమన్వయకర్త సోమ నరసయ్య, బాలల సంక్షేమ సంఘ సభ్యుడు శివరాజ్, బాలల సహాయ సేవల సమన్వయకర్త దశరథ, కేంద్ర సమన్వయకర్త హర్ష, ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, సంస్థ ప్రతినిధులు నరసింహారాజు, అశ్విని, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన లక్ష ్యంగా సమాజంలో విస్తృత అవగాహన కల్పించి, ప్రతి బాలికకు విద్య, ఆరోగ్యం, భద్రతతో కూడిన సురక్షి త బాల్యం అందించేందుకు ఈ ప్రచార యాత్ర కీలకంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.

# గ్రీవెన్స్‌లో గళమెత్తిన ప్రజలు.. వెంటనే స్పందించిన జిల్లాకలెక్టర్

**పెన్షన్, వేతనాలు, పదోన్నతులు, పాఠశాల వసతులపై తక్షణ నిర్ణయాలు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:



జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా మారింది. గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు తన ఛాంబర్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి పెద్దఎత్తున అర్జీలు స్వీకరించి, పలు సమస్యలపై అక్కడికక్కడే స్పందించి అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు నాలుగు గంటలపాటు కొనసాగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని యాదగిరిగుట్ట, పోచంపల్లి, ఆత్మకూరు, రఘునాథపురం తదితర మండలాల నుంచి ప్రజలు పాల్గొన్నారు.ప్రతి వినతిని స్వయంగా పరిశీలించిన కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి గడువులు నిర్ణయించారు.

ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పెన్షన్ సమస్యకు పరిష్కారం.

.యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామానికి చెందిన ఏలూరి పద్మ తన భర్త మరణించి ఏడు సంవత్సరాలు గడిచినా వితంతు పెన్షన్ మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తన భర్తకు వికలాంగుల పెన్షన్ వచ్చేదని, ఆయన మరణానంతరం అది నిలిచిపోయినా వితంతు పెన్షన్ ఇప్పటివరకు మంజూరు కాలేదని తెలిపారు. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారికి అర్హతలను పరిశీలించి పెన్షన్ మంజూరు ప్రక్రియను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇలాంటి కేసులను ప్రత్యేకంగా పరిశీలించి అర్హులైన వారికి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల బలోపేతానికి చర్యలు..

.రఘునాథపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తగిన మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తల్లిదండ్రులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నప్పటికీ, భౌతిక సదుపాయాల కొరత కారణంగా కొంతమంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల వైపు మళ్లుతున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, ఫర్నిచర్ వంటి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఉద్యోగి పదోన్నతిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి...

ఆత్మకూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న ఎం. బాల నరసయ్య తనకు రికార్డ్ అసిస్టెంట్‌గా పదోన్నతి ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. దీనిపై కలెక్టర్ స్పందించి సంబంధిత శాఖ అధికారులకు సేవా నియమావళి ప్రకారం పరిశీలించి అర్హత ఉంటే పదోన్నతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన హక్కులు నిరక్ష ్యం కాకుండా చూడాలని స్పష్టం చేశారు.

**ప్రతి అర్జీకి ట్రాకింగ్ , అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు.**

.గ్రీవెన్స్‌లో వచ్చిన ప్రతి అర్జీపై సంబంధిత శాఖలు నిర్దిష్ట గడువులో చర్యలు తీసుకుని నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉంచితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని స్పష్టం చేశారు.గ్రీవెన్స్ కార్యక్రమం ప్రజలకు న్యాయం జరిగే వేదికగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై పరిష్కారం పొందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల వినతులను స్వీకరించి తదుపరి చర్యలకు సిద్ధమయ్యారు.

**గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలపై తక్షణ స్పందన.**

..పోచంపల్లి మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నుంచి తొమ్మిది నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కార్మికులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ తీవ్రంగా స్పందించి జిల్లా పంచాయతీ అధికారిని వెంటనే పిలిపించి పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని ఆదేశించారు. కార్మికుల వేతనాల విషయంలో ఆలస్యం చేయడం సరికాదని, ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# కుట్రలతో కాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరపాలి

## - బూడిద భిక్షమయ్య గౌడ్

**ఆలేరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**

కుట్రలతో కాకుండా ప్రజాస్వామ్య పద్ధతిబద్ధంగా ఎన్నికలు జరపాలని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ ఆరోపించారు. గురువారం ఆలేరు మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ కౌన్సిలర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భిక్షమయ్య గౌడ్ విజయం సాధించిన కౌన్సిలర్లను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా



విఫలమైందని ఆరోపిస్తూ, "420 హామీలు నెరవేర్చలేని ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది" అని వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పది సంవత్సరాల పాలనలో సబ్బండ వర్గాల ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించారని ఆయన పేర్కొన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీహార్ తరహాలో దౌర్జన్య పాలన కొనసాగుతోందని విమర్శించరూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించకుండా కేసీఆర్ ఆయన కుటుంబాన్ని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. విద్యార్థులు, మహిళలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, కౌన్సిలర్ లు పాకాల మోనిక హరీష్, బీజని కళ్యాణి మధు, యాట శివ, మాజి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజి పి ఏ సి ఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, పట్టణ సెక్రెటరీ జనరల్ కుండే సంపత్, బోట్ల పరమేశ్వర్, జింకల రామకృష్ణ, ఆడెపు బాలస్వామి, పూల శ్రవణ్, టీంకు, గోరె మియా, జమాల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి దేవాల్నయకు శంకుస్థాపన

**తుర్కపల్లి (మోటాకొండూర్, )ఫిబ్రవరి19, ప్రభాత వార్త,**



మోటకొండూర్ మండల పరిధిలోని అబిద్ నగర్ గ్రామపంచాయతీ మధిర నిమ్మబావి లో పోచమ్మ తల్లి దేవాల్నయకు గురువారం మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సంగు బుచ్చమ్మ, సాయిరెడ్డి జనార్దన్ రెడ్డి ల కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వెల రూపాయల చప్పున ఆర్థిక సాయం అంద జేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పిటిసి పల్ల వెంకట్ రెడ్డి ,సర్పంచ్ నాయిని అమరావతి రామ చంద్రారెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు గంగపురం మల్లేష్, ఆలేరు సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు, ఎర్ర మల్లేశం, గ్రామ పెద్దలు, నూతనంగా గెలు పొందిన వార్డు సభ్యులు, బిఆర్ఎస్ మండల నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతులకు సరిపడా యూరియాని వెంటనే అందుబాటులో ఉంచాలి

**తుర్కపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

రైతులకు సరిపడా యూరియాని వెంటనే అందుబాటులో ఉంచాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాప్ ద్వారా రైతులకు చాలా



ఇబ్బందులు పడుతున్నారని ,వెంటనే యాప్ ను తీసివేసి పాత పద్ధతిలోనే యూరియాను ఇవ్వాలని అన్నారు. రైతుల ఖాతాలో రైతుబంధు వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, సెక్రటరీ జనరల్ షాగర్ల పరమేష్ యాదవ్ ,సర్పంచులు సీతరాజు పుట్ట సాయిలు, బద్దు నాయక్ , మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ మాజీ సర్పంచ్ హరినాయక్ ఇమ్మడి మల్లప్ప, గుంటి శ్రీశైలం, నాయకులు రాజేష్ నాయక్, భాస్కర్ ,మహేష్, ఐలేష్, బిక్షపతి ,యాదగిరి ,కనకయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రఘునాథపురం లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**రాజాపేట ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించిన రాజాపేట సబ్ ఇన్స్పెక్టర్ లింగారెడ్డి శివాజీ గూర్చి వివరించారు. రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, చిన్న గౌరాయపల్లి సర్పంచ్ భోగ లక్ష్మీనారాయణ, ప్రధాన ఉపాధ్యాయులు మనోజ్ కుమార్, ఏఎస్ఐ ప్రకాష్ యాదయ్య చిన్న గౌరాయపల్లి ఉప సర్పంచ్ సూర శ్రీను గ్రామ వార్డు మెంబర్లు ఎర్ర మల్లేశం తుంగ అక్షయ్ కుమార్ వడ్లకొండ మధు నాయకులు కటకం వెంకటేశం నల్ల అశోక్ పుట్టబర్తిని మల్లికార్జున్ కొండం రాజు కటకం చిన్న వెంకటేష్ భోగరాజు కటకం నాభూషణం యువ నాయకులు బొద్దుల శ్రీకాంత్ కటకం రమేష్ లోక వెంకటేష్ సామల భాస్కర్ పరమేష్ పులి నవీన్ మార్క శివ పిట్టల వెంకటేష్ సంగిశెట్టి అనిల్ కట్కం పృధ్వి రాజు బత్తేం నాగరాజు ఉచ్చంతల కవీందర్ గొర్రెంకల సాయి తుంగ స్వామి మిట్ట పవన్ గొర్రెంకల అనిల్ బేతి అనిల్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే టాలెంట్ టెస్ట్

**తుర్కపల్లి. ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహించడం కోసమే టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ అన్నారు .గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి భౌతిక రసాయన శాస్త్ర టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందాలంటే వారిలో దాగి



ఉన్న ప్రతిభ, పాటవాలను వెలికి తీసి వారిని ప్రోత్సహించడం కోసమే టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తున్నామన్నారు .మండల స్థాయిలో విజేతలుగా ప్రథమ స్థానం టిజిఎంఎస్ తుర్కపల్లిలో 9వ తరగతి విద్యార్థిని టీ. పల్లవి, ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంధమాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి కే .మనోజు లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పరీక్ష రాసిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి, మండల ఫిజికల్ సైన్స్ ఫోరం ఇన్చార్జ్ బిక్షమయ్య, ఉపాధ్యాయులు వసంత, శ్రీనివాస్, నవీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**తుర్కపల్లి. ఫిబ్రవరి 19 ప్రభాత వార్త**

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులు సీఎం కప్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ జిల్లా స్థాయి సీఎం కప్ యాదాద్రి భువనగిరి జిల్లాలోని గురుకుల పాఠశాలలో ఈనెల 9 నుండి 10 వరకు జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో బాలికలు ప్రథమ స్థానం, వాలీబాల్ బాలురు ప్రథమ స్థానం, కోకో బాలురు, బాలికలు ప్రథమ బహుమతి పొందినట్టు తెలిపారు. సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు గచ్చిబౌలిలో తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ఈనెల 20 నుండి 24 వరకు పాల్గొననున్నట్లు తెలిపారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు కబడ్డీ టీంలో 8 మంది బాలికలు, ఒక బాలురు, మహబూబ్నగర్ జిల్లాలోని మక్తల్ లో జరిగే సీఎం కప్ తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని



తెలిపారు. నలగొండ జిల్లాలోని సీఎం కప్ రాష్ట్రస్థాయి జట్టులో ఇద్దరు బాలికలు ఒక బాలురు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి , ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను అభినందించారు

# బుర్రకథ బాలయ్య స్మారక స్తూపం వద్ద నివాళులు

**రాజపేట ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన ఒరుగంటి బుర్రకథ బాలయ్య స్మరక స్తూపం వద్ద గురువారం పలువురు నివాళులు అర్పించారు. సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షులు హరినాథ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిగుళ్ల లింగం అతని కుమారుడు సుగుళ్ల గణేష్ మూల పోచయ్య జిల్లా వెంకటయ్య గ్రామ పెద్ద మనుషులు, మంత్రాల సుమన్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# లెవీ త్వరగా పూర్తి చేయాలి

**చండూరు,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**

లెవీ త్వరితగతిన పూర్తి చేయాలని పౌర సరఫరాలశాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ సూచించారు. గురువారం ఆయన చండూరులోగల రైస్‌మిల్లును తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా మిల్లులు లెవీ పూర్తి చేయాలని అన్నారు. కస్టమ్ మిల్లింగ్‌ను సకాలంలో పూర్తి చేయని మిల్లులు డిఫాల్టర్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు

# మూడవరోజు కొనసాగుతున్న శిక్షణ తరగతులు

**తుర్కపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు మూడవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఎంపీడీవో లెంకల గీతారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలను అభివృద్ధిపరిచి అనేక అంశాల గురించి నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ఉపసర్పంచ్లు ,వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామానికి వచ్చే నిధులతో చేయవలసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ ,మాస్టర్ ట్రైనర్స్ సాయికుమార్, ఎండి అల్తాఫ్ ,పవన్ కుమార్ ,గణేష్ ,జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



## కూన ఎల్లమ్మ మృతి బాధాకరం



చింతపల్లి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త :

చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామం సమైక్యనగర్ కాలనీకి చెందిన కూన ఎల్లమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు.గురువారం సమైక్య నగర్‌కాలనీ వద్ద ఎల్లమ్మ మృతదేహానికి పూలమాలవేసినివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షి ంచారు.ఆయన వెంట జక్కుల బాస్కర్,అనంతుల పెద్ద మల్లేష్,నక్కనగోని నాగరాజు,కూన మహేందర్,కూన వెంకటయ్య,కూన జంగయ్య,కూన రాములు,కూన వెంకటయ్య,జక్కుల సత్తయ్య,కూన యాదయ్య,శివర్ల రామకృష్ణ,నక్కనగోని లక్ష్మణ్ తదితరులున్నారు.

## రికార్డులను పక్కాగా నిర్వహించాలి ... జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:

కార్యాలయ రికార్డులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు.గురువారం అయన కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్యాలయ డిప్యూటీ తహసిల్దార్‌తో సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.కంప్యూటర్ సెక్షన్,ఇతర విభాగాల సహాయకుల వద్దకు వెళ్లి రికార్డులు, ఫైల్స్ తదితర వివరాలను అడిగారు.అంతేకాకుండా భూ భారతిలో ఎన్ని ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయని సంబంధిత సెక్షన్ క్లర్క్‌ను ఆరా తీశారు.సిబ్బంది కార్య స్థానంలో ఉండాలని చెప్పారు.కార్యాలయ రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.కొత్త రేషన్ కార్డు నిమిత్తం పెల్లిపాకలకు చెందిన పాక వెంకటయ్య కార్యాలయానికి రాగా,వివరాలను అడిగి తెలుసుకుని వెంకటయ్య దరఖాస్తు పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిటికి సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు



నడిగూడెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

మండలంలోని రాగిత రామచంద్రపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సిరిపురం గ్రామానికి చెందిన నలుగురు గాయపడ్డట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. టాటా టియాగో కార్లో రామాపురం నుండి సిరిపురం వెళుతుండగా మార్గమధ్యంలో మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి పక్కన ఉన్న తాటి చెట్టుకు ఢీకొట్టడంతో సిరిపురం గ్రామానికి చెందిన పసుపులేటి యాదగిరి, వెంకటేశ్వర్లు, వీరబ్రహ్మం, మరొకరు గాయపడ్డట్లు ఎస్సై తెలిపారు. గాయపడ్డ వారిని ప్రథమ చికిత్స నిమిత్తం నడిగూడెం ప్రభుత్వ

# ఘనంగా ఛత్రపతి శివాజీ 396జయంతి వేడుకలు

చింతపల్లి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:

హిందూ హృదయ సామ్రాట్,హైందవి స్వరాజ్య స్ఫూర్తిదాయకుడు గెరిల్లా యుద్ధ నిపుణుడు, మొఘల్ సామ్రాజ్య పతనానికి కారకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో 396జయంతి వేడుకలుఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు,యూత్ సభ్యులు కలసి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు,దేశభక్తి, పరిపాలనలో చూపిన ప్రతిభ యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.వేడుకల్లో భక్తి గీతాలు,నినాదాలు,ర్యాలీ నిర్వహించి శివాజీ మహారాజ్ ఆశయాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ కన్వీనర్ సొమరాజు ప్రదీప్ కుమార్,బీజేపీ మండల అధ్యక్షులు సముద్రాల నగేష్,చెనమోని రాములు,శివర్ల రమేష్,వెన్నం శేఖర్,బొడ్డు మహేష్,కుంభం శ్రీనివాస్‌రెడ్డి,కుకడపు రామకృష్ణ,పున్న భీమేష్,కృష్ణ,సతీష్,నాల్లా శివకుమార్,గజ్జె అభినవ్,ఆంజనేయులు,కంచకట్ల వినోద్,శ్రీకాంత్,ఆగిరు రవి,వీకే శ్రీను,అగిరి నరేందర్,కిషోర్,విరమళ్ళ యాదయ్య, గుండ్లపల్లి వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేశ్వరస్వామి జాతర ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

చండూరు,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:

ప్రసిద్ధమైన శ్రీ మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు(జాతర) ఈనెల22 ఆదివారం నుండి 28శనివారం వరకు జరుగనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.(జాతర)కు సంబంధించిన ఆహ్వాన పత్రికను గురువారం దేవాలయంలో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆవిష్కరించారు.ఈనెల 22ఆదివారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవము,24 మంగళవారం గాయత్రీ యజ్ఞము,25 బుధవారం విమాన రథోత్సవము,26 గురువారం అగ్నిగుండాలు,28న భూ,నీళా సమేత శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమాలన్నీ బ్రహ్మశ్రీ



చింతపల్లి హరికిషన్‌శర్మ,ప్రవీణ్‌శర్మ,అజయ్‌శర్మ,ఆలయ పూజారి గుర్రం సత్యనారాయణ పర్యవేక్షణలో జరగనున్నాయి.ఆవిష్కరణ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం బిక్షమయ్య మాట్లాడుతూ జాతర కార్యక్రమాలలో పట్టణ,పరిసర ప్రాంత ప్రజలంతా పాల్గొని ఆ స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరారు. కార్యక్రమంలోకౌన్సిలర్ కోడి వెంకన్న,పద్మశాలిసంఘం గౌరవ అధ్యక్షులు పులిపాటి ప్రసన్న,గౌరవ సలహాదారులు కోడి గిరిబాబు,ఉపాధ్యక్షులు రాపోలు సత్యనారాయణ, పున్న ధర్మేందర్,ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు,ఆలయ అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

చింతపల్లి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త :

శివాజీ మహారాజ్ వ్యక్తిత్వం,ఆయన భావజాలం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని విశ్వహిందూ పరిషత్ ప్రకండ అధ్యక్షులు సందుపట్ల రాజేశ్ సాగర్ అన్నారు.గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతిని మాల్ పట్టణ కేంద్రంలోని గోడకొండ్ల,వెంకటేశ్వరనగర్‌లో ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోడుకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య హాజరై శివాజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా అన్ని కులాలు,వృత్తులవారికి ఆత్మగౌరవాన్ని అందించే లౌకిక వ్యవస్థతోపాటు హైందవ స్వరాజ్యం ఏర్పాటుకోసం అహరనశలు కృషిచేసిన



మహనీయుడు ఛత్రపతి శివాజీ అన్నారు.దౌర్జన్యం,బానిసత్వాన్ని పారద్రోలేందుకు విదేశీయులపై దండయాత్ర చేసి స్వయం ప్రతిపత్తిగల రాజ్యాన్ని స్థాపించిన శివాజీ మహారాజ్ మహారాష్ట్రతోపాటు యావత్ భారతదేశానికి ప్రేరణగా నిలిచారని కొనియాడారు. శివాజీ మహారాజ్ వ్యక్తిత్వం,ఆయన భావజాలాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవలసిన అవసరముందని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కనిగిరి గోవర్ధన్,పోలగోని బాలరాజ్‌లక్ష్మణ్ సాగర్,గోవిందరాజు,మాదారం శ్రీరాములు,గొట్టె పర్వతాలు,పల్లపు శీను, జంగయ్య గౌడ్,ఇడుకుల భరత్,రాము,సాగర్,పోలేపల్లి నరేష్,వినీత్,క్రాంతి,అశోక్, తదితరులు పాల్గొన్నారు

## అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు

### సెల్ఫోన్ టవర్ల బ్యాటరీ దొంగల ముఠా అరెస్

### మూడు లక్షల 60 వేల విలువగల ఆరు బ్యాటరీలు, ఒక కారు స్వాధీనం

మునగాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :అంతరాష్ట్ర దొంగలను మునగాల పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి జాతీయ రహదారి 65 పై మొద్దులచెరువు స్టేజి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసు వారిని గమనించి ఒక కారు లో ఉన్న వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా తను సిబ్బందితో కలిసి వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. కారు తనిఖీ చేయగా అందులో సెల్ ఫోన్ టవర్ల కు చెందిన బ్యాటరీలను గుర్తించి విచారించగా నలుగురు నిందితులు సెల్ఫోన్ టవర్లను లక్ష్యంగా చేసుకొని



బ్యాటరీలు దొంగతనం చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. వారి నుంచి ఆరు బ్యాటరీలను ఒక కారును స్వాధీనపరచుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు. వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన తబరక్ హుస్సేన్, ఉత్తరాఖండ్ చెందిన అహ్మద్ సుఫియాన్, ఉత్తరప్రదేశ్ కు చెందిన రైసుద్దీన్, సులేమాన్ లుగా గుర్తించారు. వీరు సెల్ఫోన్ టవర్ల నందు బ్యాటరీ పనులు చేసే సమయంలో పరిచయమైనట్లు గుర్తించడం జరిగిందని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. నిందితులు జలసాలకు అలవాటు పడి ఎలాగైనా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకుని దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని సెల్ఫోన్ టవర్ నందు బ్యాటరీ పనిచేసిన అనుభవం ఉండటంతో సెల్ఫోన్ టవర్ బ్యాటరీలు దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. వికారాబాద్ జిల్లా, గద్వాల జిల్లాలలో ఐదుచోట్ల ఇలాంటి దొంగతనాలకు పాల్పడి అక్కడ దొంగిలించిన బ్యాటరీలను సికింద్రాబాద్ కు చెందిన అమిత్ కుమార్ అనే వ్యక్తి ద్వారా ఈ బ్యాటరీలను ఢిల్లీలో ఉన్న వ్యక్తికి అమ్ముతున్నట్లుగా ఒప్పుకున్నారు .ఇలా అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూ ఉన్నారు. అలాగే మునగాల మండల పరిధి జాతీయ రహదారి 65 పై గల ఇంద్రానగర్ వద్ద ఉన్న జియో సెల్ టవర్ నందు ఆరు బ్యాటరీలను దొంగలించినట్లు ఒప్పుకున్నారు అని ఎస్ఐ చెప్పారు. దీంతో వీరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.

## అనుముల పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:**



అనుముల పాఠశాలలో సుపరిపాల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్గా సునీత, డీఈవోగా శిల్ప, మండల విద్యాధికారిగా మేఘన, పాఠశాల హెడ్మాస్టర్ గా సిద్దు, వివిధ హోదాలను చక్కగా విధులు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, ఉపాధ్యాయులు మధు, విజయలక్షి ్మ ,యశోద మమత, సత్యనారాయణ, యమునా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వైస్ ఛైర్మెన్ గౌని రాజా రమేష్

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:**



హాలియా మున్సిపాలిటీ 1 వ వార్డ్ లో ఇంటి ముందు కరెంట్ స్థంబాలు అడ్డుగా ఉన్నాయని వార్డ్ ప్రజలు రాజా రమేష్ కి ఎలక్షన్ ప్రచారం లో భాగంగా తెలియజేశారు. అదే రోజు నేను గెలిచినా వెంటనే ఆ సమస్య పరిష్కరిస్తాను అని మాట ఇచ్చి, మాట ప్రకారం గెలిచినా వెంటనే కరెంట్ అధికారులతో మాట్లాడి ఇంటి కి అడ్డుగా వున్నా స్థంబాలు తీసి పక్కకు పాతించి, అదనపు స్తంబాలు పాతించి మాట నిలబెట్టుకున్న హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్. ఈ సంఘటన పట్ల వార్డ్ ప్రజలు అభినందలు తెలుపుతూ వర్షం వ్యక్తం చేశారు

## భీమా కుటుంబానికి అండ ఎస్ఐ నాగరాజు

**నూతనకల్.. ఫిబ్రవరి 19 ప్రభాతవార్త...**



జీవిత బీమా కుటుంబానికి అండగా ఉంటుందని స్థానిక ఎస్సై నాగరాజ్ అన్నారు మండల కేంద్రానికి చెందిన షేక్ అబ్దుల్లా ఇటీవల మృతి చెందాడు. మృతుడు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా కలిగి ఉన్నాడు. గురువారం మృతునికి మంజూరైన రూ.3,54,096/బీమా చెక్కును మృత్తిని భార్య షేక్ అప్సరి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ మిర్యాల సర్పంచ్ అనంతుల శీను వరంగల్ డీజీఎం గంగుల సతీష్ డి ఎం భరత్ బి ఎం భరత్ కుమార్ బింగి మమత సుధాకర్ సయ్యద్ ఉస్మాన్ మల్యాల రాముడు బూడిద మురళి రాజు బాలకృష్ణ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కి వినతి

**నూతనకల్.. ఫిబ్రవరి 19 ప్రభాతవార్త..**



మండలంలోని అలుగునూరు గ్రామానికి రేషన్ దుకాణాన్ని మంజూరు చేయాలని సర్పంచ్ కాసా నరేందర్ అధికారులను కోరారు. గురువారం గ్రామానికి రేషన్ దుకాణాన్ని మంజూరు చేయాలని కోరుతూ గ్రామస్తులతో కలిసి తహసిల్దార్ శ్రీనివాస్ రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రేషన్ దుకాణం లేకపోవడంతో లబ్ధిదారులు ఇక్కట్లకు గురవుతున్నారని అధికారులు వెంటనే స్పందించి రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోరంట్ల వెంకన్న ఇటికాల ప్రసాద్ బంటు యాదగిరి పొడేటి సతీష్ తదితరులు ఉన్నారు.

## సర్పంచులు కార్యదర్శులతో సమయం సమావేశం

**తిరుమలగిరి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మండలం పంచాయతీ అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఓ లాజర్ అధ్యక్షతన మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్ లు కార్యదర్శులు మద్య సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు గ్రామ పంచాయతీ లో వారి యొక్క విధులు బాధ్యతల గురించి వివరించి తగు సూచనలు సలహాలు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ భీమ్ సింగ్ మనల విద్యాధికారిఐ శాంతయ్య ఏపీఎం లక్షి ్మ ఏపీవో లక్షి ్మ సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి పరీక్ష కేంద్రంలో సమగ్ర సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.గురువారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర విభాగంలో, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆధ్వర్యంలో, అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి అధ్యక్షతన పరీక్షల నిర్వహణపై కేంద్రాల ప్రధాన పర్యవేక్షకులు, విభాగాధికారులకు శిక్షణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల కోసం జిల్లాలోని అన్ని కేంద్రాలలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 28 పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు త్రాగునీరు, సరైన వెలుతురు, గోడ గడియారాలు, పరిశుభ్రతతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పరీక్షలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పరీక్షల కమిటీ, పర్యవేక్షణ బృందాలు, అకస్మిక తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఎటువంటి అవకతవకలు జరిగినా సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరీక్షల నిర్వహణలో ప్రతి అధికారి తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి, విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ శాఖ అధికారులు, కేంద్రాల ప్రధాన పర్యవేక్షకులు, విభాగాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ధీరుడి స్ఫూర్తి సమాజానికి దిక్సూచి





**గుండాల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహా ధీరుడు, స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తి ప్రతి భారతీయునికి మార్గదర్శకమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని మరిపడిగా గ్రామంలో శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆయన ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ కేవలం రాజు మాత్రమే కాకుండా దేశభక్తి, ధైర్యం, నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. 1630 ఫిబ్రవరి 19న మహారాష్ట్రలో జన్మించిన శివాజీ, మొఘల్ సామ్రాజ్యాన్ని ధైర్యంగా ఎదుర్కొని స్వరాజ్యాన్ని స్థాపించి భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.శివాజీ ధైర్యం యువతకు ఆదర్శంశత్రువుల కదలికలను ముందుగానే పసిగట్టేందుకు గూఢచార వ్యవస్థను ఏర్పాటు చేసి, సమర్థవంతమైన పాలనతో తన సామ్రాజ్యాన్ని రక్షి ంచిన గొప్ప నాయకుడిగా శివాజీ మహారాజ్ నిలిచారని అన్నారు. స్త్రీలకు గౌరవం, ప్రజల సంక్షేమం, దేశ రక్షణపై ఆయన చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.విగ్రహాలు ఏర్పాటు చేయడం మాత్రమే కాకుండా, శివాజీ మహారాజ్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్వార్థపూరిత ఆలోచనలను విడిచిపెట్టి సమష్టి కృషితో సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.గ్రామంలో పండుగ వాతావరణంమరిపడిగా గ్రామంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని శివాజీ మహారాజ్కు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమం సందర్భంగా జై శివాజీ నినాదాలతో గ్రామం మారుమోగింది.పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలోసర్పంచ్ గూడెపు కుమార్,యాదాద్రి డీసీసీబీ మాజీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్,బండారి సుభాష్, దుంపల శ్రీనివాస్, సింగారం ఉప్పలవ్విగ్రహ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులుపాల్గొని శివాజీ మహారాజ్కు ఘన నివాళులు అర్పించారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహ న్యాయం చేయాలంటూ బంధువుల ఆందోళ

**గుర్రంపోడు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

:అప్పుల భాదను తట్టుకోలేక ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం రాత్రి గుర్రంపోడు లో జరిగింది. ఎస్ఐ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కిరాణం వ్యాపారి గంగసాని అంజయ్య (68) ఇంట్లో గడ్డిమందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతను గతంలో అప్పుల వాళ్ళ వత్తిళ్ల తట్టుకోలేక ఏపీ పెట్టుకున్నాడు. అప్పుల వత్తిళ్ల తట్టుకోలేకనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతనికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. భార్య గంగసాని శివమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.అంజయ్య మృతికి న్యాయం చేయాలంటూ ఆందోళన చేసిన బంధువులుగుర్రంపోడు మండల కేంద్రంలో అనుమానాస్పదంగా మృతి చెందిన గంగసాని అంజయ్య కుటుంబానికి న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు నల్లగొండ దేవరకొండ ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వ్యాపారంలో నష్టం వచ్చి ఐ పీ పెట్టుకున్నాక కూడా అప్పుల వాళ్ళ ఒత్తిడితో మనస్థాపానికి గురి అయ్యి సూసైడ్ నోట్ రాసి క్రిమిసంహారక మందు తాగి మృతి చెందిన అంజయ్య మృతికి పరోక్షంగా కారణమైన వారిని కఠినంగా శిక్షి ంచాలని కోరారు.పోలీసుల చర్య తో ఆందోళన విరమించారు.



## వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ జాయింట్ ట్రెజరీగా లక్ష్మీ ప్రసన్న

నేరేడుచర్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ జాయింట్ కోశాధికారిగా నేరేడుచర్లకు చెందిన గేల్లీ లక్ష్మీప్రసన్నను వాసవి క్లబ్ గవర్నర్ సతీష్ కుమార్ నియమించారు, లక్ష్మీ ప్రసన్న గతంలో నేరేడుచర్ల వనిత క్లబ్ అధ్యక్షురాలిగా, డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గా పనిచేశారు, ఆమె నియామకం పట్ల వాసవి క్లబ్ ఐ ఈ సి ఆఫీసర్ రాచకొండ విజయలక్ష్మి తో పాటు స్థానిక వాసవి వనిత క్లబ్ ల పి ఎస్ టి లు సభ్యులు అభినందనలు తెలిపారు

## దేవలాతండలో పశు వైద్య శిభిరం

### పశుపోషణ పై అవగాహన కల్పించిన డాక్టర్ రవి



**పాలకీడు, ఫిబ్రవరి, 19, ప్రభాతవార్త** పాలకీడు మండలంలోని దేవలా తండా గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. గర్భకోశ వ్యాధులతో బాధ పడుతున్న 15 గేదెలకు చికిత్స అందించి మందులు పంపిణీ చేశారు. 40 లేగ దూడలకు నట్టల మందు అందించారు. ఈ ఈ సందర్భంగా జాన్ పహాడ్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్. రవి పశు పోషణ పై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎల్ ఎస్ ఏ కృష్ణ, గోపాలమిత్రలు , రైతులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి సోమప్ప ఆదాయం 3.65 లక్షలు

నేరేడుచర్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలంలోని చారిత్రాత్మక సోమప్ప ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా 3,65,401 రూపాయల ఆదాయం సమకూరింది, గురువారం ఆలయ ఆవరణలో హుండి లెక్కింపు జరిపారు, కొబ్బరికాయల వేలంపాట ద్వారా 116000 రూపాయలు, లడ్డు వేలంపాట ద్వారా 50000 రూపాయలు, దర్శనం టికెట్ల ద్వారా 90000 రూపాయలు, హుండి ద్వారా 109401 రూపాయల ఆదాయం సమకూరింది, ఈ హుండీ లెక్కింపులో ఆలయ కమిటీచైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ దేవాదాయ శాఖ మేనేజర్ మృత్యుంజయ శాస్త్రి, ఇన్స్ పెక్టర్ సంతోష్ రెడ్డి , వైస్ చైర్మన్ లోడంగలక్ష్మీ సోమవరం గ్రామ ఉపసర్పంచ్ ఆడపు గోపి గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్ కృష్ణారావు ఎలిశయ్య పాల్వాయి గోపాలకృష్ణ బురుగుల తండా గ్రామ శాఖ అధ్యక్షుడు అఖిల్ గోవర్ధన్ భుజంగరావు సోందుమియా విజయ్ గోపి పి రవి విజయ్ మన్నయ్య మామిడి శీను ఆలయ పూజారి ఇటువంటి శ్రీనివాస శాస్త్రి తదితరులు పాల్గొన్నారు

## హైందవ ధర్మ రక్షకుడు చత్రపతి శివాజీ

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త:** హైందవ ధర్మ రక్షణ కోసం భారత జాతి ఉన్నతి కోసం పోరాడిన గొప్ప యోధుడు చత్రపతి శివాజీ అని శివా జీ యువజన సంఘం నాయకులు అన్నారు. గురువారం సాయంత్రం హుజూర్ నగర్ పట్టణంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా పట్టణం లో ని రామాలయం నుండి ఇందిరా చౌక్ వరకు ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించా రు. ఈ సందర్భంగా పలువురు యువజన సంఘం, బజరంగ్ దళ్ నాయకులు మాట్లాడుతూ భారత దేశ అఖండతకు కృషి చేసి హిందూ ధర్మా న్ని కాపా డడం కోసం రాజీలేని యుద్ధా లు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో బజరంగ్ దళ్ సభ్యులు అంకతి అప్పయ్య, శ్రీను, వెంకన్న గోపి, వెంకట్ విశ్వకాంత్, నవీన్ రమేష్, నాగబాబు విజయ్ కోలా నాగేశ్వర రా వు, కిరణ్ సాయి రవి రాంబాబు, నాగరాజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు



## కన్నుల పండుగగా శ్రీలక్ష్మీ తిరుపతమ్మ నాటక ప్రదర్శ న

మేళ్లచెరువు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:



స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవస్థానం కల్యాణ మహోత్సవం బ్రహ్మోత్సవం జాతర ఉత్సవాల్లో భాగంగా వీరమణి నాట్య కళా మండలి ఆధ్వర్యంలో గురువారం గోపయ్య స్వామి సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ నాటక ప్రదర్శన జరిగింది. సదా వీరమ్మ, జనిగె వెంకటేశ్వర్లు, కొండలు, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, శివరామశర్మ, మోహనకృష్ణమాచార్యులు, వీరయ్యగౌడ్, వెంకటరెడ్డి, హనుమంత గౌడ్, సైదులుగౌడ్, కాశయ్య, ఆంజనేయులు పోషించిన వివిధ పాత్రలు భక్తులను అలరించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించారు.

## రైతులు రైతు గుర్తింపు కార్డు కోసం నమోదు చేసుకోవాలి.

**మేళ్లచెరువు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** మేళ్లచెరువు మండల కేంద్రంలో గురువారం జరిగిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి జాకోట్ పద్మ మాట్లాడుతూ, పట్టాదార్ పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతు వెంటనే రైతుగా నమోదు చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కోసం డిప్యూటీ అగ్రికల్చరల్ ఆఫీసర్లు, రైతు వేదికలు లేదా మీసేవా కేంద్రాలను సందర్శించాలని, వారి పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డు ఫోటోకాపీలు మరియు వారి ఆధార్ కార్డుకు లింక్ చేయబడిన సెల్‌ఫోన్‌ను తీసుకురావాలని ఆమె సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ శాఖలు అందించే అనేక సబ్సిడీలు మరియు పథకాలను పొందడానికి ప్రత్యేకమైన రైతు ఐడి నంబర్ చాలా కీలకమని ఆమె వివరించారు. రైతులు ఖచ్చితంగా రైతు నమోదును పూర్తి చేయాలని ఆమె చెప్పారు. మరిన్ని వివరాలు అవసరమైన వారు మండల వ్యవసాయ అధికారిని సెల్ నంబర్ 8977755707లో సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీగా నియమితులైన గంజి శివకి సన్మానం

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:



జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇటీవల నియామకం చేసిన హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ నూతన పట్టణ కమిటీలో పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం యువ నాయకుడు గంజి శివ జాయింట్ సెక్రటరీ పదవి పొందడాన్ని హర్షిస్తూ గురువారం పద్మశాలి కళ్యాణ మండపంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శాలువా పూలమా లలతో ఘన సన్మానం చేసారు. ఈ సందర్భంగా పద్మశాలి సం ఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ పద్మశాలి సామా జిక వర్గాన్ని గుర్తించి పట్టణ కాంగ్రెస్ లో పదవి ఇవ్వటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ అవకాశం ఇచ్చిన మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కమ్యూనిటీ తర ఫున హృదయ పూర్వక కృత జ్ఞతలు తెలియజేస్తున్నామన్నా రు. ఈ కార్యక్రమం లో పద్మశాలి భవన కమిటీ అధ్యక్షులు నామ ని కుమార్ స్వామి, గౌరవ అధ్య క్షులు ధీకొండ లక్ష్మీనారాయణ, నామ ని చంద్రశేఖర్,ధీకొండ వెంకటే శ్వర్లు, సంగిచెట్టి వెంక టేశ్వర్లు గుర్రం శ్రీనివాస్, కల కుంట్ల సైదులు, కొండ రాజేంద్ర ప్రసాద్. పిండిప్రోలు కోటేశ్వర రావు, ముసిని శాంబయ్య, వెంక టేశ్వర్లు, పులిపాటి కిషోర్, వనం రమేష్, వనం సురేష్ నామని మధు, తదితరులు పాల్గొన్నారు

## వేణుగోపాలస్వామి ఆలయ పాలకవర్గం ఏర్పాటుకు ధరఖాస్తు చేసుకోవాలి




**హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** మండలంలోని బూరుగడ్డ శ్రీ ఆదివరహా లక్ష్మీనరసింహా వేణుగోపాలస్వామి దేవస్థానం పాలకవర్గం ఏర్పాటుకు ఆసక్తి అర్హత ఉన్న స్థానికులు ధరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ వారు గురువారం ఒక ప్రకటనలో కోరారు . దేవస్థాన వంశపారం పర్యము కానీ నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటు కు నిర్ణీత దరఖాస్తు ఫారం తో 20 రోజుల్లో సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్లగొండ కు ధరఖాస్తు చేసుకోవాలని ఆ ప్రకటనలో సూచించారు . పూర్తి వివరాల కు స్థానిక ఆలయ ఈవో ఎంపీ లక్ష్మణరావుని పనివేళల్లో స్వయంగా గాని, 9849474038 నెంబరు గాని లో సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు .

## రంజాన్ మాసంలో ముస్లింల ఉపవాస దీక్షలకు ప్రత్యేక సౌకర్యాలు

### మున్సిపల్ కమిషనర్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్



**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త :** రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు పట్టణంలోని మసీదులలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంచినీటి ఇతర అవసరాలను కల్పిస్తామని చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం రంజాన్ ఉపవాసాలు మొదలైన సందర్భంగా మున్సిపాలిటీలో దొంత గాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ శ్రీ తన్నీరు మల్లిఖార్జున్ బి . శ్రీనివాస్ ల ఆధ్వర్యం లో ముస్లిం మత పెద్దలు నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో ఉన్న అన్నీ మసీదుల వద్ద ప్రత్యేక పారిశుద్ధం, త్రాగు నీటి వసతి ఏర్పాటు చేసి ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతం గా ఉపవాస దీక్షలు చేసుకునే విధంగా అన్ని విధాలుగా సహ కరిస్తామని తెలిపారు. ఈ సమా వేశం లో 19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ, ముస్లిం నాయకులు ఎస్. కె మన్సూర్ అలీ, సైదామేస్త్రి, బిక్కన్ సాబ్ షఫీ , సయ్యద్ రఫీ, అలీ రహీం, మున్సిపల్ ఏ ఈ వినోద్ కు మార్, సీనియర్ అసి స్టెంట్ కే. రంగా రావు, పలువురు ముస్లిం నాయకులు, కార్యాల య సిబ్బంది పాల్గొన్నారు.

## అధిక ధరలకు యూరియా విక్రయాలు జరిపితే కఠిన చర్యలు

### మండల వ్యవసాయ అధికారి శశాంక్

చింతలపాలెం, ఫిబ్రవరి 19 (ప్రభాత వార్త): అధిక ధరలకు యూరియా విక్రయాలు జరిపితే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి శశాంక్ హెచ్చరించారు. చింతలపాలెం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలలో యూరియా బస్తాలను ఎమ్మార్పీ ధరలకు కాకుండా అధిక ధరలకు విక్రయిస్తున్నారని పీక్లా నాయక్ తండాకు చెందిన రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన వ్యవసాయ అధికారి మండల కేంద్రంలోని ఎరువుల డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. యూరియా బస్తాలను తప్పనిసరిగా ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత ఫెర్టిలైజర్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎరువుల దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.